## విందులో పాల్గొన్న ప్రముఖులు



విందులో పాల్గొన్న చేవెళ్ళ ఎంపీ రంజిత్‌రెడ్డి, వికారాబాద్, తాండూర్ మాజీ ఎమ్మెల్యేలు మెతుకు అనంద్, పైలట్ రోహిత్‌రెడ్డి

**కోట్‌పల్లి,జనవరి 24, ప్రభాతవార్త;** కోట్‌పల్లి మండల పరిధిలోని అన్నాసాగర్ గ్రామంలో బుధవారం నాడు గ్రామ సర్పంచు రాధాక్రిష్ణ ఏర్పాటు చేసిన విందులో బీఆర్ఎస్ పార్టీ నాయకులతో చేవేళ్ళ ఎంపీ రంజిత్‌రెడ్డి, వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు అనంద్, తాండూర్ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డిలు పాల్గొన్నారు, ఈకార్యక్రమంలో కోట్‌పల్లి మాజీ మార్కెట్ చైర్మన్ ఉప్పరి మహేందర్, బీఆర్ ఎస్‌పార్టీ సీనియర్ నాయకులు పాంగె పాండు, రవిగౌడ్, రాములు, మంగళి నాగేష్, కావలి అనం తయ్య, గడ్డం అనిల్, వీరబ్రహ్మం, తదితరులు ఉన్నారు,

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## నర్సింహారెడ్డికి బెస్టు సర్టిఫికెట్ ఆఫ్ అవార్డు



బెస్టు సర్టిఫికెట్ అవార్డు అందిస్తున్న దృశ్యం

**కోట్‌పల్లి,జనవరి 24, ప్రభాతవార్త;** తెలంగాణ యూత్ కాంగ్రెస్ డోర్ టూ డోర్ క్యాం పెనింగ్‌లో బెస్టు సర్టిఫికెట్ ఆఫ్ అవార్డు అందుకున్న కోట్‌పల్లి మండల పరిధిలోని మోత్కుపల్లికి చెందిన తెలం గాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రధాన కార్య దర్శి పి, నర్సింహారెడ్డికి బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో తెలంగాణ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివసేనరెడ్డి,వికారాబాద్ యూత్ జిల్లా అధ్యక్షులు సతీష్‌రెడ్డి, తెలంగాణ యూత్ కాంగ్రెస్ ఇంచార్జీ సూరబీ చేతుల మీదిగా సర్టిఫికేట్ అం దజేశారు. ఈసందర్భంగా తెలంగాణ రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి పి,నర్సింహారెడ్డి మాట్లా డుతూ. నాకు ఈ సర్టిఫికేట్ అవార్డు ఇవ్వడం చాలా సంతోషకరంగా ఉందని అలాగే ప్రతి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు అని తెలిపారు.ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గోన్నారు,



మంత్రి దామోదరం రాజనర్సింహ్మకు వినతిపత్రం అందజేస్తున్న అనిల్‌గౌడ్

## కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో ఇష్టారాజ్యంగా సేవలు

### పలు అంశాలపై మంత్రికి అనిల్‌గౌడ్ ఫిర్యాదు

**ఆమనగల్లు, జనవరి24, ప్రభాతవార్త:** కల్వకుర్తి నియోజకవర్గంలోని ప్రభుత్వ ఆసుపత్రులలో పలు సమస్యలు వెంటాడుతున్నాయని యువజన కాంగ్రేస్ తాలూకా అధ్యక్షుడు అనిల్‌గౌడ్ అన్నారు. ఇష్టారాజ్యంగా ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది వ్యవహరిస్తుండడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొంటూ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మకు ఫిర్యాదు చేశారు. బుధవారం ఆమనగల్లు,మాడ్గుల, యూత్ కాంగ్రేస్ అధ్యక్షులు అండేకర్ రాజశేఖర్, గాదెమోని దళపతి, తాలూకా కార్యదర్శి జంగయ్యగౌడ్, ఇమ్రాన్‌బాబా, శివప్రసాద్‌లతో కలిసి హైదరాబాద్‌లోని మంత్రి ఛాంబర్‌లో అనిల్‌గౌడ్ మర్యాదపూర్వకంగా కలుసుకుని కల్వకుర్తి ఆసుపత్రిపై ఫిర్యాదు చేశారు. వైద్యారోగ్యశాఖా జిల్లా అధికారులు అలసత్వం ధోరణి ప్రదర్శిస్తుండడంతో ఆసుపత్రులలో పనిచేసే సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వ అండదండలతో కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది లాంగ్ స్టాండింగ్‌లో విధులు నిర్వర్తిస్తున్నారని, దీంతో వారు అంకితభావం కొరవడి సక్రమంగా పనిచేయడంలేదని మంత్రికి ఫిర్యాదు చేశారు. దీంతో ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరును ప్రక్షాళన చేస్తున్నామని, త్వరలోనే అన్ని సర్దుబాట్లు అవుతాయని మంత్రి హామి ఇచ్చినట్లు అనిల్‌గౌడ్ తెలిపారు.

## ఏకాగ్రత,పట్టుదలతో చదివితే విజయం ఖాయం

### బహదుర్‌పుర ఎమ్మెల్యే ముబీన్ ఖాన్



విద్యార్దులకు పుస్తకాలను పంపిణీ చేస్తున్న బహదుర్‌పుర ఎమ్మెల్యే

**కొడంగల్,జనవరి 24ప్రభాతవార్త** విద్యార్దులు ఏకాగ్రత, పట్టుదలతో చదవితే విజయం తప్పక వరిస్తుందని ఎంఐఎం పార్టీ బహదుర్‌పుర ఎమ్మెల్యే ముబీన్ ఖాన్ అన్నారు. బుధవారం కొడంగల్ పట్టణ కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో ఎంఐఎం పార్టీ నియోజకవర్గ అద్యక్షులు ఎస్బీ.గుల్షన్ అద్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉర్దూ మీడియం పదవ తరగతి చదువుతున్న విద్యార్దిని,విద్యార్దులకు విద్యాబివృద్ధి ఉపయోగపడే గైడ్‌లు,పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు విద్యార్దులు ఇట్టి పుస్తకాలను సద్వినియోగం చేసుకొని పదవ తరగతి పరీక్షల్లో మంచి ర్యాంకులు సాధించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో పార్టీ నాయకులు ఖలీల్ అహ్మద్,ఎండీ.మజహార్, కరీం, అషరఫ్, షేక్ అహ్మద్,ఖాలు భాయ్,ముస్తాఫా, అబీద్, రూమాన్, షానబాస్ తదితరులు పాల్గొన్నారు.

## బాలికల చదువు సమాజానికి వెలుగు



బహుమతులు ప్రదానం చేస్తున్న డాక్టర్ రవీంద్రయాదవ్

**కొడంగల్,జనవరి 24ప్రభాతవార్త**

బాలికల చదువు సమాజానికి వెలుగు సమాజంలో స్త్రీ పురుష అసమానతలు తొలగి బాలికలు అన్ని రంగాల్లో రాణించాలని మండల విద్యాధికారి రామ్‌రెడ్డి,డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ రవీంద్రయాదవ్,టీవీవీ రాష్ట్ర నాయకులు రవీందర్‌గౌడ్‌లు అన్నారు.బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం కొడంగల్ జడ్పీహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో రామకృష్ణ సేవా సమితి కొడంగల్ నియోజకవర్గ శాఖ అద్వర్యంలో గత స్వామి వివేకానంద జయంతి సందర్బంగా నిర్వహించిన ఉపన్యాస,వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్దిని,విద్యార్దులకు బహుమతులను ప్రధానం చేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతు వివేకానంద జీవితం యువతకు ఆదర్శమని,భావితరాలకు దిశ నిర్దేశమన్నారు. సమాజంలో స్త్రీ పురుష అసమానతలు తగ్గాలని బాల్య వివాహాలు అరికట్టడంలో మనమందరం భాగస్వామి కావాలన్నారు. కార్యక్రమంలో రామకృష్ణ సేవా సమితి సభ్యులు బాకారం చంద్రశేఖర్,ప్రధాన కార్యదర్శి అనంద్ బ్రదర్స్ కేవీఎం వెంకట్, గౌరారం గోపాల్,ఉపాద్యాయులు గోపినాథ్,అనంద్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా కండక్టర్లు సఫర్ !



### భయం భయంగా రాత్రిపూట డ్యూటీలు
### ఆర్టీసీ అధికారుల తీరుపై ప్రజాసంఘాల ఆగ్రహం
### యూనియన్లు లేక కార్మికులు విలవిల

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** ఆర్టీసీలో యూనియన్లకు మంగళం పాడటంతో కార్మికుల గోడు పట్టించుకునే నాథుడు కరువైనారు. యూనియన్ ఎన్నికల విధానానికి ప్రభుత్వం మోకాలడ్డు పెట్టడంతో కొంతమంది అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. డ్రైవర్, కండక్టర్లు తమ సమస్యలను చెప్పుకొనే పరిస్థితి లేక నలిగిపోతున్నారు. పనిఒత్తిడి తట్టుకోలేక పలువురు కార్మికులు ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు వెలుగు చూస్తున్నాయి. వారి చావులకు కారణాలను కూడా అధికారులు దాచి పెడుతున్నారు. తమకు అనుకూలంగా ఉండే ఒకరిద్దరు కార్మికులను చేరదీసి సహచర కార్మికుల మధ్య చిచ్చు పెడుతున్నారనే విమర్శలు వస్తున్నాయి. పని భారం, డ్యూటీ వేళలపై ప్రశ్నించే యూనియన్లు ప్రస్తుతం లేక కార్మికుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. మద్దతు ఇచ్చేందుకు ముందుకు వస్తున్న ప్రజాసంఘాల నేతలకు అధికారులు సరైన సమాధానాలు ఇవ్వడం లేదు. రీజియన్‌లో ఉన్న పలు డిపోలలో నిత్యం ఈ తంతు ఎదురవుతోంది. జిల్లాలో వికారాబాద్, పరిగి, తాండూరు డిపోలు ఉన్నాయి. గతంలో కార్మికులు తమ హక్కులు, విధుల కోసం పోరాడి సాధించుకున్నారు. ప్రస్తుతం మహిళా కండక్టర్లకు పని భారం పెరిగిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మహిళా కండక్టర్ల మధ్య చీలికలు తీసుకువచ్చి కొంతమంది అధికారులు ఇబ్బందులు పెడుతున్నట్లు ఇటీవల కొత్త ఎమ్మెల్యేల దృష్టికి వచ్చింది. రోజూ 8 గంటలకు మించకుండా డ్యూటీలు ఇవ్వాలి. రాత్రి 8 గంటల లోపు వారి డ్యూటీలు పూర్తి కావాలి. కానీ అధికారులు ఈ నిబంధనలపై పెద్దగా స్పందించడం లేదని విమర్శలు వస్తున్నాయి. సంస్థ నష్టాల నుంచి గట్టెక్కించాలంటే అందరూ సమానంగా డ్యూటీలు చేయాలని కార్మికులపై ఒత్తిడి తెస్తున్నారని తెలిసింది. అనుకూలంగా ఉన్న ఒకరిద్దరు జూనియర్లను డిపోలలో తిప్పుతూ వేగుల్లా మార్చుకున్నారు. వారు అధికారులకు చాడీలు చెబుతూ పబ్బం గడుపుతున్నారని కార్మికులు వాపోతున్నారు. ఉదయం నుంచి రాత్రి 11 గంటల వరకు మహిళా కండక్టర్లు డ్యూటీలు చేస్తున్న సంఘటనలు నిత్యం చోటు చేసుకుంటున్నారు. బస్సులో ఎలాంటి సంఘటన జరిగినా తమకు సమాచారం ఇవ్వాలంటూ పలువురు అధికారులు హుకూం జారీ చేసినట్లు సమా చారం. ఇటీవల హైదరాబాద్ మార్గంలో ఓ డిపో బస్సు గేదెలను ఢీకొట్టిందంటూ స్థానికులు అధికారులకు సమా చారం ఇచ్చారు. ఈ విషయం తమకెందుకు తెలపలేదంటూ అధికారులు సదరు బస్సు డ్రైవర్, కండక్టర్లకు మూడు రోజుల పాటు డ్యూటీలు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టారు. అత్యసవర వేళలో సెలవు ఇవ్వమని ప్రాధేయ పడినా అధికారులు పట్టించుకోలేదని మరో డిపో కండక్టర్ వాపోయారు. జిల్లాలోనిఇ ఆయా డిపోలలో విద్యార్థుల బస్ పాసుల కోసమంటూ పలువురు సిబ్బందిని కేటాయించారు. వారం రోజుల్లో చేయాల్సిన డ్యూ టీని వారు నెల రోజుల పాటు సాగదీస్తూ కాలయాపన చేస్తున్నారని ఓ డిపో సిబ్బందిపై విమర్శలు వస్తు న్నాయి. డిపో అధికారులు వ్యక్తిగత పనులపై వెళ్లినా నలుగైదు మంది సిబ్బంది కూడా వెళుతున్నారని సమా చారం. డ్యూటీలు చేస్తూ సంస్థ రాబడికి కృషి చేస్తున్న కార్మికులు ఇలాంటి వారి తీరుపై మండిపడుతున్నారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పలువురు ఆర్టీసీ అధికారుల సూచన మేరకు ప్రచారంలో కూడా పాల్గొన్నారని, పలుచోట్ల డబ్బుల పంపిణీ, పోస్టల్ బ్యాలెట్ కొల్లగొట్టడంతో ప్రధాన పాత్ర పోషించారని ఆరోపణలు వచ్చాయి. ఈ వ్యవహారంపై విచారణ జరపకుండానే అధికారులు చేతులు దులుపుకొన్నారని ప్రజాసంఘాల నేతలు మండిపడుతున్నారు. పలువురు ఎమ్మెల్యేలకూ ఈ విషయం చేరవేసినట్లు తెలిసింది.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్‌శర్మ, జిల్లా ఎస్పీ కోటిరెడ్డి

## గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లు ఎస్పీ కార్యాలయ పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేయాలి

### జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్‌శర్మ

**వికారాబాద్,జనవరి 24, ప్రభాతవార్త:** గణతంత్ర దినోత్సవ వేడుకలను ఎస్పీ కార్యాలయంలోని పరేడ్ గ్రౌండ్స్ లో 26న ఉదయం 9 గంటలకు నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏ ర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్‌శర్మ అధికా రులను ఆదేశించారు. బుధవారం ఎస్పీ కార్యాలయంలో గణతంత దినోత్సవ వేడుకల ఏర్పాట్లను జిల్లా ఎస్పీ కోటిరెడ్డి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పరేడ్ గ్రౌండ్స్ లో ముఖ్య అతిథి సందేశం, పోలీసు గౌరవ వందనం, విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు, వివిధ శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనుల స్టాల్స్, విఐపి, మీడియా ప్రతినిధులకు సంబంధించిన గ్యాలరీలో ఏర్పాటుతో పాటు, ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాల అందజేత తదితరు లు కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు.అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడ్డి, డిఆర్‌డిఓ కృష్ణన్, వికారా బాద్ ఆర్డిఓ విజయకుమారి, తహసిల్దార్ లక్ష్మీనారాయణ, కలెక్టర్ కార్యాలయ ఏఓ అమరేందర్, మున్సి పల్ కమిషనర్ జాకీర్‌అహ్మద్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలను పాటించి రోడ్డు ప్రమాదాలు నివారించాలి

### జాతీయ రోడ్డుభద్రతా మాసోత్సవాలు ప్రారంభం




కలెక్టరేట్‌లో రోడ్డు భద్రతా మాసోత్సవాల బ్యానర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ గౌతమ్, డిటిఓ కిషన్ తదితరులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 24, ప్రభాతవార్త:** మోటార్ వాహనాలు విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో రహదారి ప్రమాదాలు కూడా పెరుగుతున్నాయని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. వేగవంతమైన పోటీతత్వంలోని మానవతప్పిదాలు, అతివేగంగా వాహనాలను నడుపుతుండటంతో ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించినట్లయితే రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చని ఆయన పేర్కొన్నారు. మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో బుధవారం జాతీయ రోడ్డు భద్రతా మాసోత ్సవాల కరపత్రం, బ్యానర్‌ను కలెక్టర్ జిల్లా రవాణా అధికారి కిషన్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈనెల 15 నుంచి ఫిబ్రవరి 14వ తేదీ వరకు ఈమాసోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని ట్రాఫిక్ రూల్స్‌పై వాహనదారులకు అవగాహన కల్పించి, సెల్‌పోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేసే వారిపై చర్యలు తీసుకోవాలని, నియమ నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లా రవాణా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యానవన పంటల సాగుతే అధిక లాభాలు పొందాలి

### జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి




అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

**వికారాబాద్,జనవరి 24, ప్రభాతవార్త:** ఉద్యాన పంటలు సాగు చేస్తూ రైతులు అధిక లాభాలు పొందే విధంగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి తెలిపారు. శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం, ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మామిడి సాగు పై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ముందుగా జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ బి.నీరజ ప్రభాకర్, శాస్త్రవేత్తలు, అధికారులతో జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఉద్యానవన పంటల సాగులో సైంటిస్టుల, అధికారుల సలహా సూచనలు తీసుకుంటూ పంటల దిగుబడులను పెంచుకుంటూ లాభాల బాటలో కొనసాగాలన్నారు. వికారాబాద్ ప్రాంతం అన్ని పంటలు సాగు చేసేందుకు అ ుకూల వాతావరణం ఉందని, రైతులు ఉద్యాన పంటలు సాగు చేస్తూ ఆర్థికంగా ఎదగాలని కలెక్టర్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యానవన పంటల సాగుకై ప్రాధాన్యత ఇస్తుందని, ఇప్పటికే జిల్లాలో కృషి విజ్ఞాన కేంద్రం స్థాపించేందుకు భూమి సేకరణకు సిద్ధమవుతుందని ఆయన తెలిపారు. భవిష్యత్తులో వికారాబాద్ జిల్లా అభివృద్ధికి ఎంతో అవకాశం ఉందని, ఉద్యానవన పంటలో భాగంగా కూరగాయలు, పండ్లు, పూల తోటల సాగుకు రైతులను ప్రోత్సహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఇప్పటికే జిల్లాలో 13వేల ఎకరాల విస్తీర్ణంలో మామిడి సాగు జరుగుతుందని తెలిపారు. అనంతగిరి రైతు ఉత్పత్తి సంస్థను ఏర్పాటు చేసి మామిడి పండ్ల ు దేశ, విదేశాలకు కూడా ఎగుమతి చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఉద్యానవన పంటలతో పాటు జిల్లాలో కూరగాయల సాగుకు అధికారులు, రైతులు కృషి చేయాలని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యానవన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ బి.నిరజా ప్రభాకర్ సూచించారు. హైదరాబాద్‌కు అతి సమీపంలో ఉన్న వికారాబాద్ జిల్లాలో కూరగాయలు, పూలు, పండ్ల సాగు విస్తీర్ణం పెంచాలని ఆమె తెలిపారు. అదేవిధంగా అంతర్ పంటల సాగుకు వనరులతో ఎక్కువ లాభం పొందే ఉద్యానవన పంటలను సాగు చేస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఆమె అన్నారు. పంటలు వేసే క్రమంలో ఒకే పంటను ఎక్కువ మోతాదులో వేయకుండా దఫా దఫాలుగా వేయాలని ఆమె సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఉద్యాన, పట్టు పరిశ్రమల శాఖ సంచాలకులు భగవాన్, అపెడ ఏజిఎం ఆర్.పి.నాయుడు, ఉపసం చాలకులు మధుసుదన్, ఎఫ్‌పిఓ డైరెక్టర్ సుబ్బారెడ్డి, ఏఆర్‌ఫామ్ ఎండి మమ్మద్ రఫీ, ఉద్యానవన శాఖ అధికారులు కమల, వైజయంతి, అర్చన, విజయ్‌కు మార్‌లతో పాటు బ్యాడ్మింటన్ జాతీయ క్రీడాకారిణి గుత్తా జ్వాలా, అధికారులు రైతులు పాల్గొన్నారు. రైతులను ప్రోత్సహించాలని ఆమె సూచించారు. యువ రైతులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని ఉద్యానవన సాగుకు ముందుకు వెళ్లాలని సూచించారు. ఉత్తర భారతదేశానికి, ఇతర దేశాలకు ఎగుమతి చేసే విధంగా పంటల సాగును పెంచే దిశగా ఉండాలని తెలిపారు. రైతుల బిడ్డలుగా ఉండి వారసత్వంగా వ్యవసాయాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఆమె సూచించారు. తక్కువ

## ఉపాధ్యాయులు రాక పోవడంతో ఆరుబయటే విద్యార్థులు

### అనుమతి లేకుండా టీచర్ గైర్హాజర్



పాఠశాల ఆవరణలో ఆడుకుంటున్న విద్యార్థులు

**బంట్వారం,జనవరి 19 (ప్రభాతవార్త) :** ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయురాలు ఎలాంటి అ నుమతులు లేకుండా గైర్హాజర్ కావడంతో విద్యార్థులంతా ఆరుబయటే ఉండాల్సి వచ్చింది. మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యార్థులంతా పాఠశాల ఆవరణలోనే తమకు తామే కూర్చుని ఆటపాటల్లో నిమగ్నమయిన సంఘటన బంట్వారం మండల పరదిలోని తొరుమామిడి కాంప్లెక్స్‌కు చెందిన బస్సాపూర్ పాఠశాలలో బుధవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే బస్వాపూర్ ప్రాథమిక పాఠశాలలో సుమారు 65 మంది విద్యార్థులు ఉండగా, ఇద్దరు టీచర్లు పనిచేస్తున్నారు. కాగా ఒక టీచర్ అ నూషా మెడికల్ లీవ్ లో వెళ్ళగా, నాగవేణి టీచర్ ప్రస్తుతం పని చేస్తుంది. బుధవారం ఎలాంటి అన ుమతులు తీసుకోకుండా నాగవేణి విధులకు గైర్హాజర్‌యింది. అయితే ఈ పాఠశాలన ు నిర్వహణ చూడాల్సిన కాంప్లెక్స్ హెచ్ఎం శారద పట్టించుకోకపోవడంతో విద్యార్థులంతా ఉదయం నుండి మద్యాహ్నం 12 గంటల వరలకు పాఠశాల ఆవరణలో ఆటపాటలతో కాలం వెళ్లదీశారు. విష యం తెలుసుకొని గ్రామస్తులు కొందరు ఉన్నతాధికారులకు తెలియజే యడంతో విషయం బయటకు వచ్చింది. లక్షల్లో జీతాలు తీసుకుంటూ ఇలా పిల్లల ను గాలికి వదలడం ఉపాధ్యాయులకు తగదని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**విధులకు గైర్హాజరైన నాగవేణి పై చర్యలు తీసుకుంటాం : ఎంఈవో చంద్రప్ప**

ఎలాంటి సమాచారం లేకుండా విధిలకు గైర్హాజరైన నాగవేణి టీచర్ పై చర్యలు తీసుకుంటామని, ఇప్పటికే మేము జారీ చేశామని ఎంఈఓ చంద్రప్ప తెలియజేశారు. అయితే పాఠశాల తొరుమామిడి కాంప్లెక్స్ హెచ్ఎం పరిధిలో ఉంటుండగా సదరు హెచ్ఎం శారద నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లనే ఈ సంఘటన చోటు చూసుకుందని పేర్కొన్నారు. దీనిపై ఇప్పటికే డిఇఓ గారికి తెలియజేసినట్లు ఆయన చెప్పారు. విదుల పట్ల నిర్లక్ష్యం వహించె ఉపాద్యాయులపై కఠిణ చర్యలు తీసుకుంటామన్నారు.

## కొడంగల్ అన్ని రంగాల్లో అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం

### మండల సర్వసభ్య సమావేశంలో కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్

**కొడంగల్,జనవరి 24ప్రభాతవార్త** కొడంగల్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందే దిశగా ప్రణాళికలు సిద్ధం అవుతున్నాయని,ఇందుకుగాను మండల పరిధిలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లు అభివృద్ధికి సహకరించాలని కొడంగల్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటి(కడా) ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి,ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్‌లు అన్నారు. బుధవారం స్దానిక ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్ అద్యక్షతన జరిగిన సమావేశంలో కడా ప్రత్యేకాధికారి ముఖ్య అతిధిగా హజరైయ్యారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు గ్రామాల్లో సమగ్ర అభివృద్ధి కోసం సంభందిత అధికారులతో ప్రణాళికలు సిద్దం చేస్తున్నట్లు తెలిపారు.ప్రధానంగా విద్య,వైద్యం,ఉపాధితో పాటు అంగన్‌వాడీ భవన నిర్మాణాలు,సీసీ రోడ్లు,డ్రైనేజీ వ్యవస్ద తదితర వాటి కోసం నివే దికలు తయారు చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ ప్రాంత ప్రజలు వ్యవసాయంపైనే అధా రపడి జీవనం కొనసాగించడంతో అగ్రో ఇండస్ట్రీయల్ ఏర్పాటుతో రైతులకు మేలు చేకూరుతుందన్నారు. కొడంగల్ నియోజకవర్గం నుంచి గెలుపొందిన సీఎం రేవంత్‌రెడ్డికి ఈ ప్రాంత పరిస్దితులపై పూర్తి అవగాహన ఉందని వివరించారు.దీంతో అందుకు అనుగుణంగా అభివృద్దే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్లు చెప్పారు.కోస్గీలో పాలిటెక్నిక్ కళాశాలను ఇంజనీరింగ్ కళాశాలగా అప్‌గ్రేడ్ చేయడం జరుగుతుం దన్నారు. కొడంగల్,కోస్గి ప్రభుత్వాసుపత్రులను 100 పడకల ఆసుపత్రులుగా ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందించడం జరిగిందన్నారు.సర్పంచ్‌ల పదవికా లం ఈనెల 30తో ముగియనుండడంతో ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతుం దన్నారు. ఇందుకుగా అధికారులు బాధ్యతాయుతంగా వ ్యవహరిస్తు సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా పనిచేయాలన్నారు.విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదన్నారు. అలాగే కొడంగల్ మండల అభివృద్ధికి గాను మండల పరిధి లోని అధికారులందరూ అందుబాటులో ఉండాలన్నారు.సర్పంచ్‌లు,ఎంపీటీసీలు ఇతర ప్రజాప్రతినిధులు అభివృద్ధికి సహకరించాలన్నారు.గ్రామాల వారిగా ఉన్న సమస్యలను చెప్పాలన్నారు. సమస్యల పరిష్కారం కోసం ప్రతిపాదనలు సిద్దం చేసి ప్రభుత్వానికి నివేదిస్తే నిధులు మంజూరీ అవుతాయాన్నారు.కొడంగల్‌కు మంచి రోజులు వచ్చాయని సమస్యలు పరిష్కరించుకోవడానికి సమిష్టిగా కృషి చేయాలన్నారు.ఈ సందర్బంగా సభలో పలువురు సర్పంచ్‌లు వారి అభిప్రాయాలు సభ దృష్టికి తీసుకువచ్చారు.ఆయా గ్రామాల్లో ఉన్న సమస్యలను వివరించారు.రైతులకు మేలు జరుగాలంటే పాలశీతలీ కేంద్రం ఏర్పాటు చేయాలని పాల ఉత్పత్తిని పెంచాలని ఇందనూర్ సర్పంచ్ బాల్‌రెడ్డి అన్నారు. పశువైద్యం పేరుతో రైతుల దగ్గర సంభందిత సిబ్బంది డబ్బులు వసూలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు.హస్నాబాద్ సర్పంచ్ పకీరప్ప మాట్లాడుతు గొర్రెల పంపిణీ చేయాలని కోరారు.పర్సాపూర్ సర్పంచ్ సయ్యద్ అంజద్ మాట్లాడుతు మధ్యాహ్న భోజన మహిళలకు బిల్లులు రావడం లేదన్నారు.ఎంఈఓ రాంరెడ్డి మాట్లాడుతు మండల పరిధిలోని బూర్జుఖాన్‌పల్లి,తుపాకుల తండాల్లో ప్రాథమిక పాఠశాలలు మూత పడ్డాయని వాటిని తెరిపించే ప్రయత్నం చేయాలన్నారు. సమా వేశంలో ఎంపీడీఓ పాండు,తహశీల్దార్ విజయ్‌కుమార్,ఎంఈఓ రాంరెడ్డిలతో పాటు ఆయా గ్రామాల సర్పంచ్‌లు,ఎంపీటీసీలు,ఆయాశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అడ్డగుట్ట డివిజన్ అభివృద్ధికి నిరంతరం కృషి : లింగాని ప్రసన్న


అడ్డగుట్ట బి సెక్షన్‌లో రోడ్డు పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ లింగాని ప్రసన్న తదితరులు

అడ్డగుట్ట, జనవరి 24 ప్రభాతవార్త: అడ్డగుట్ట డివిజన్‌లోని వివిధ ప్రాంతాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని కార్పొరేటర్ లింగాని ప్రసన్న శ్రీనివాస్ తెలిపారు. బుధవారం అడ్డగుట్ట బిసెక్షన్‌లో లక్షలాది రూపాయల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా లింగాని మాట్లాడుతూ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ సహకారంతో అడ్డగుట్ట అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు లింగాని శ్రీనివాస్, మహ్మద్, వడ్డెర ఎల్లయ్య, వసంత, ఇస్మయిల్, రవి, నరేశ్, గోపీ తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బాగాంధీ మహిళా కళాశాలకు న్యాక్ ఏ+గ్రేడ్

కంటోన్మెంట్, జనవరి 24 ప్రభాతవార్త: గ్రేటర్ హైదరాబాద్‌లోని వెస్ట్ మారేడ్‌పల్లిలో ప్రసిద్ధిగాంచిన కస్తూర్బాగాంధీ మహిళా డిగ్రీ, పిజి కళాశాలకు న్యాక్ ఏ + గ్రేడ్ రావడం అభినందనీయమని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.రాజశ్రీ తెలిపారు. కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రతి 5 సంవత్సరాలకు నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడేషన్ కౌన్సిల్ పర్ టీమ్ సభ్యులు జరిపే సర్వేలో తమ కళాశాలకు 2005,2012, 2017 సంవత్సరాల్లో ఏ గ్రేడ్ గుర్తింపు లభించగా, 2024లో జనవరి 10,11తేదీల్లో నిర్వహించిన సర్వేలో తమ కళాశాలకు ఏ + గ్రేడ్ గుర్తింపు దక్కడం అభినందనీయమన్నారు.

## అమ్మాయిలను సమానత్వంతో చూడాలి


ర్యాలీలో ప్లకార్డులతో పాల్గొన్న విద్యార్థులు

నాచారం, జనవరి 24 ప్రభాతవార్త: పురుష... స్త్రీ లింగ బేధం లేకుండా అమ్మాయిలను సమానత్వంతో చూడాలని సుప్రభాత్ మోడల్ హైస్కూల్ చైర్మన్ నల్లనర్సింహ్మారెడ్డి విజ్ఞప్తి చేశారు. నాచారం సుప్రభాత్ మోడల్ హైస్కూల్ ఆధ్వర్యంలో బుధవారం జాతీయ బాలిక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బాలికల పట్ల గౌరవం, సమానత్వాన్ని పెంపొందించేందుకు ప్లకార్డులతో నాచారం చౌరస్తా నుంచి హబ్సిగూడ చౌరస్తా వరకు తిరిగి హబ్సిగూడ నుంచి నాచారం స్కూల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపల్ భాను విశాల్, అడ్మిన్ ఆఫీసర్ సిహెచ్, ఆశలత మాట్లాడుతూ సమాజంలో బాలికల సంరక్షణ,హక్కులు ఆరోగ్యం, విద్య, సామాజిక ఎదుగుదల మొదలైన అంశాల పై పిల్లలకు, పేరెంట్స్‌కు తెలియజేసేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ సంపత్ రెడ్డి,అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ నరేందర్ రెడ్డితో పాటు ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీకి సన్మానం



అఫ్జల్‌గంజ్, జనవరి 24 ప్రభాతవార్త: శాసనమండలి సభ్యులుగా నియమితులైన టిపిసిసి కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్‌ను ఐఎన్‌టియుసి తెలంగాణ రాష్ట్ర కమిటి ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈమేరకు ఎమ్మెల్సీగా ఎన్నికైన మహేష్‌కుమార్‌గౌడ్‌ను శాలువ కప్పి తెలంగాణ రాష్ట్ర ఐఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి అదిల్‌షరీఫ్, ఆర్.డి. చంద్రశేఖర్, వెంకటేశ్వర్‌రెడ్డి, నాగన్నగౌడ్‌లు సన్మానించారు. పార్టీ కోసం కష్టపడి పని చేసేవారికి తప్పకుండా కాంగ్రెస్ పార్టీ గుర్తింపు ఇస్తుందన్నారు. ఈకార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఉపేందర్‌రావు

నిజాంపేట్, జనవరి 24, ప్రభాతవార్త : బాచుపల్లి పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన జె.ఉపేందర్ రావును 17వ డివిజన్ కార్పొరేటర్ ఆగంరాజు ముది రాజ్ మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందించి శాలువాతో తస్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ యూత్ అధ్యక్షులు బద్రి, బసి ప్రెసిడెంట్ చందు, ఢిల్లేశ్వరరావులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్యలను పరిష్కరించండి

కొంపల్లి, జనవరి 24, ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో సినిప్లెనెట్ రోడ్డు శ్వేతశుభం అపార్ట్‌మెంట్ ముందు గత నెలరోజులుగా డ్రైనేజీపై కప్పు పూర్తిగా పాడై అటుగా వచ్చే వాహనదారులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. అదే రోడ్డులో స్కూల్స్, పెద్ద పెద్ద అపార్ట్‌మెంట్‌లు కూడా ఉన్నాయి. దీంతో అటుగా వెళ్ళే వాహనాలు కూడా రోజు వందల సంఖ్యలో వెళ్తుంటారు. రాత్రి వేళల్లో చాలామంది ద్విచక్ర వాహనదారులు డ్రైనేజీ దగ్గర పడి గాయాలు కూడా అయ్యాయి. ఎదురుగా ఉన్న శ్వేతశుభం అపార్ట్‌మెంట్‌కు చెందిన సెక్యూరిటీ గార్డులు డ్రైనేజీ సమస్యను ఉన్నట్లు ప్రమాదాలను అరికట్టేందుకు చెట్టుకొమ్మను ఏర్పాటు చేశారు. ఇప్పటికైనా మునిసిపల్ అధికారులు స్పందించి డ్రైనేజీ మరమ్మత్తు పని పూర్తి చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

## డివిజన్లలో సమస్యలపై ఆరా


స్థానిక సమస్యలపై పర్యటిస్తున్న కొలను హనుమంత్‌రెడ్డి

నిజాంపేట్, జనవరి 24, ప్రభాతవార్త : నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ 13,14 డివిజన్‌లలో సమస్యలను తెలుసుకోవడానికి బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కొలను హనుమంత్‌రెడ్డి, నాయకులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి, కొలన్ రాజశేఖర్‌రెడ్డిలతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికంగా నెలకొన్న పలు సమస్యలను స్థానికుల ద్వారా తెలుసుకుని, సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలోనే పరిష్కరిస్తామని కొలను హనుమంత్‌రెడ్డి ప్రజలకు హామి ఇచ్చారు.

### శ్రీరామకుంట పార్కులో యుఎస్‌టి కార్పొరేట్

## సాఫ్ట్‌వేర్ సంస్థవారి ఆధ్వర్యంలో హరితహారం

నిజాంపేట్, జనవరి 24, ప్రభాతవార్త : శ్రీరాములుకుంట పార్కులో బుధవారం యుఎస్‌టి కార్పొరేట్ సాఫ్ట్‌వేర్ సంస్థవారు, నిర్మణ్ ఎన్‌జిఒ ఆధ్వర్యంలో శ్రీరామకుంట పార్కును శుభ్రం చేసి, మొక్కలు నాటడం జరిగింది. మున్సిపల్ కమీషనర్ వారి సిబ్బందితో కలిసి హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాంపేట్‌లో ఉన్న చెరువులను దత్తత తీసుకోవల్సిందిగా యుఎస్‌టి కార్పొరేట్ సాఫ్ట్‌వేర్ సంస్థవారిని కోరారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో కార్పొరేటర్ జ్యోతి రెడ్డి, బండారి లైఅవుట్ సంక్షేమ సంఘం అధ్యక్షులు నరసింహారెడ్డి, శ్రీరాములు కుంటకు సోలార్‌లైట్లు, ఇరిగేషన్, ఫ్లూటింగ్ ఫౌంటెన్లు వేయవలసిందిగా కోరారు. యుఎస్‌టి కార్పొరేట్ సాఫ్ట్‌వేర్ సంస్థ టీమ్ లీడర్ విజయకుమార్, ఎన్జీవో టీమ్ లీడర్ రఘువీర్‌లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారికి కార్పొరేటర్ ధన్యవాదాలు తెలిపారు.

## మీ అందరి దీవెనలతో విజయం సాధించా : ఎమ్మెల్యే వివేకానంద


ఎమ్మెల్యేను సత్కరిస్తున్న స్థానిక ప్రజలు

జీడిమెట్ల, జనవరి 24, ప్రభాతవార్త : మీ అందరి దీవెనలు, ఆశీస్సులతోనే ఇంతటి అఖండ విజయం సాధించానని, గెలుపు లో భాగస్వాములైన ప్రతీ ఒక్కరికీ ధన్య వాదాలు తెలిపేందుకు ఈ కృతజ్ఞత యాత్ర చేపట్టడం జరిగిందని ఎమ్మెల్యే వివేకానంద పేర్కొన్నారు. తనపై నమ్మకంతో అఖండ విజయాన్ని అందించిన కుత్బుల్లాపూర్ ప్రజానీకానికి ధన్యవాదాలు తెలియజేసేందుకు ఎమ్మెల్యే కెపి వివేకానంద చేపట్టిన కృతజ్ఞయాత్ర బుధవారం 12వ రోజుకు చేరుకుంది. 125 గాజులరామారం డివిజన్ బాలయ్యనగర్, రావి నారాయణరెడ్డి నగర్ 1,2,3,4, ఈస్ట్, వెస్ట్ కాలనీలు, దేవేందర్ నగర్, కట్ట మైసమ్మ బస్తీ, పోచమ్మ బస్తీ, బండ నవాజ్ బస్తీ, గాలిపోచమ్మ బస్తీ, నరసింహ బస్తీ, బతుకమ్మ బండ, కైసర్ నగర్ బస్తీలలో కృతజ్ఞత యాత్ర జోరుగా సాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ విజయంతో రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల శేషగిరి, డివిజన్ అధ్యక్షులు విజయరామ్‌రెడ్డి, ఫాక్స్ డైరెక్టర్ పరిషే శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్‌రాజ్, అడ్వకేట్ కమలాకర్, రషీద్‌బేగ్, రావుల పృథ్వీ తదితరులు పాల్గొన్నారు.

## ఫలక్‌నుమా ఆర్టీసీ డిపోలో డ్రైవర్స్ డే

చాంద్రాయణగుట్ట, జనవరి 4 ప్రభాతవార్త : పాతబస్తీ ఫలక్‌నుమా ఆర్టీసీ డిపోలో బుధవారం డ్రైవర్స్‌డే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఫలక్‌నుమా ఏసిపి సుధాకర్ మాట్లాడుతూ రోజు దైనందిన కార్యక్రమంలో డ్రైవర్ల పాత్ర ముఖ్యమైనదని, ప్రమాదాలు జరగకుండ తగు జాగ్రత్తలు వహించాలని ఆయన తెలిపారు. విధి నిర్వాహణలో ప్రతిభ కనపరిచిన ఉద్యోగులకు నగదు, అవార్డులు, ప్రశంసా పత్రాలు అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఫలక్‌నుమా ఆర్టీసీ డిపో మేనేజర్ జాకీర్ హుస్సేన్, అసిస్టెంట్ మేనేజర్ రాజయ్య, అసిస్టెంట్ ఇంజనీరు దయాకర్‌తో పాటు ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వానికి సమస్యలను నివేదించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

చిక్కడపల్లి, జనవరి 24 ప్రభాతవార్త: రాష్ట్రంలో ప్రైవేట్ జూనియర్ కళాశాలలకు వెంటనే స్కాలర్‌షిప్స్‌లన్నింటిని వెంటనే మంజూరు చేయాలని తెలంగాణ ప్రైవేట్ జూనియర్ కళాశాల యాజమాన్యా సంఘం రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో తెలంగాణ ప్రైవేట్ జూనియర్ కళాశాల యాజమాన్యా సంఘం ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు ఎ.వరదారెడ్డి, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గౌరీ సతీష్, గౌరు తిరుపతిరెడ్డి, కోర్ కమిటీ సభ్యులు డాక్టర్ నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమావేశంలో పలు తీర్మాణాలను చేశారు. రాష్ట్రంలో రెండు దశాబద్దాలుగా బహుళ అవసరాలు(మిక్స్‌డ్ అక్యుపెన్సీ) భవనాలలో కొనసాగుతున్న కళాశాలల ఫైర్ ఎన్‌ఓసీ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని, ఇంటర్మీడియేట్ ట్యూషన్ ఫీజు ప్రస్తుతం ధరలసూచిని బట్టి నిర్ణయించేందుకు కృషి చేయాలని సమావేశం నిర్ణయించింది. కార్పొరేట్ కళాశాలల విధానాలను నియంత్రించడంతో పాటు కట్టడి చేయాలని, ప్రజాప్రభుత్వం వచ్చినందున సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని సమావేశం నిర్ణయించింది.

## తల్లిదండ్రులు యువతకు స్ఫూర్తిదాయకం ఫణిభార్గవ్ జయంతి

నాంపల్లి, జనవరి 24 ప్రభాతవార్త : క్లబ్‌లు పబ్‌లు హోటళ్లల్లో విచ్చలవిడి పోకడలు ఖర్చులతో అట్టహాసంగా జరపడం తల్లిదండ్రులకు, జరుపుకోవడం యువతకు పరి పాటి అయిపోయిన నేటి సమాజంలో సదుద్దేశం, సత్‌సంకల్పంతో ఒక ఫణిభార్గవ్ తండ్రి టీన్‌యేజ్‌లో తన కొడుకు పుట్టిన రోజుకు ప్రతీసంవత్సరమిచ్చే అయిదువేల పైచిలుకు డబ్బులను భౌతికంగా దూరమై తొమ్మిదేళ్లయినా అతని యాదిలో జయంతి రోజున నిస్సహాయులకు ప్రముఖ అతిథుల చేతులమీదుగా ఆర్థిక సహాయమందిస్తూ స్ఫూర్తిదాయకంగా నిలువడం విశేషమని నిర్వాహక సంస్థలు కళానిలయం, శ్రీత్యాగరాయ గానసభ మీడియాకు తెలిపారు. చిక్కడపల్లి శ్రీత్యాగరాయ గానసభ కళాసుబ్బారావు కళావేదికలో 27శనివారం రాత్రి 6గంటల నుండి జవహర్‌బాల భవన్ పూర్వ డైరెక్టర్ డా. ఎం.కె.రాము సభాధ్యక్షతన జరిగే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ సంపాదకుడు కొండుభట్ల రామచంద్రమూర్తి విశిష్ట అతిథులు డా. ఏనుగు నరసింహారెడ్డి, కళా వి.ఎస్.జనార్ధన్‌మూర్తి, బైస దేవదాసు, డా. రెం టాల జయదేవ తదితరులతో కలిసి ముగ్గురికి నగదు పురస్కారం, ఇంటర్ విద్యార్థికి ఆర్థిక సహాయం, ప్రముఖ నేత్ర వైద్యురాలు డాక్టర్ వి.లత ఆత్మీయ సత్కారం చేయనున్నట్లు వారు వివరించారు. సభకు ముందు సాంస్కృతిక ప్రదర్శనలుంటాయని, అధికసంఖ్యలో ప్రేక్షకులు, యువత విచ్చేసి స్ఫూర్తినొంది ఫణిభార్గవ్ జయంతిని విజయవంతం చేయాలని కోరారు.


అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశిస్తున్న కార్పోరేటర్

## మంజూరైన పనులను వేగవంతంగా పూర్తి చేయండి : కార్పొరేటర్ రోజాదేవి

కెపిహెచ్‌బి కాలనీ, జనవరి 24, ప్రభాతవార్త : వివేకానందనగర్ డివిజన్‌లో మంజూరైన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని డివిజన్ కార్పొరేటర్ రోజాదేవి రంగారావు పేర్కొన్నారు. వివేకానంద నగర్ డివిజన్‌లోని వివేకానంద నగర్ కాలనీలో హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ సివరేజ్ బోర్డు డీజిఎం వెంకటేశ్వర్లు, మేనేజర్ ప్రియాంక, జిహెచ్ఎంసి ఏఈ ఆశలతో కలిసి కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు బుధవారం పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్‌లో మంజూరైన సివరేజ్ లైన్స్, సీసీ అండ్ బీటి రోడ్స్ పనులను కాంట్రాక్టర్స్ తోటి మాట్లాడి తొందరగా చేయించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, రామచంద్రరావు, హిమగిరిరావు, రవికుమార్, వెంకటేశ్వరారవు, గురువారెడ్డి, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ మహేష్ కుమార్‌గౌడ్‌ను కలిసిన కరాటే కోచ్ బృందం

కెపిహెచ్‌బి కాలనీ, జనవరి 24, ప్రభాతవార్త : కూకట్‌పల్లి చెందిన నమ్రత, సంజయ్‌లు ఆల్ ఇండియా యూనివర్సిటీ కరాటే గేమ్స్‌కు ఎంపికయ్యారు. వచ్చే నెలలో పంజాబ్‌లో జరిగే పోటీల్లో పాల్గొంటారు. ఈ సందర్భంగా కరాటే కోచ్ అబ్దుల్ బాకీ ఆధ్వర్యంలో నూతనంగా ఎమ్మెల్సీగా బాధ్యతలు స్వీకరించిన మహేష్ కుమార్‌గౌడ్‌ను తెలంగాణ కరాటే అసోసియేషన్ అధ్యక్షులుని మర్యాదపూర్వకంగా కలిశారు. సందర్భంగా వారి ద్వారా అభినందనలు పొందారు. ఈ కార్యక్రమంలో ఫతేనగర్ కాంగ్రెస్ డివిజన్ ప్రెసిడెంట్ రమేష్, తమాండో కరాటే మార్షల్ ఆర్ట్స్ అకాడమీ జనరల్ సెక్రటరీ డా.విజయ భవాని, సెయిరూపేష్, కరాటే మాస్టర్ రామస్వామి, హరి, నజీర్, జిషాన్ తదితరులు పాల్గొన్నారు.

## రాడిసన్ హోటల్‌లో పేకాడుతున్న 13మంది అరెస్ట్

హైదరాబాద్, జనవరి 24,ప్రభాతవార్త: పేకాట శిబిరాలపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. తాజాగా బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 4లోని రాడిసన్ స్టార్ హోటల్‌లో భారీ ఎత్తున నిర్వహిస్తున్న పేకాట శిభిరంపై పోలీసులు దాడి చేశారు. ఆన్‌లైన్‌లో బుక్‌చేసుకుని ఆఫ్‌లైన్‌లో ఆడుతున్న13మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. పేకాట రాయుళ్ల వద్ద నుంచి రూ.32 లక్షల విలువైన కూపన్లు నగదు స్వాధీనం చేసుకున్నారు. అరెస్ట్ అయిన వారిలో కొందరు మహిళలు ఉన్నట్లు సమాచారం. బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## భారతరత్న కేవలం ఉత్తరాదివారికే ప్రకటించటం అన్యాయం

**టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా**

ముషీరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త: దక్షిణాది వారికి ప్రాధాన్యత ఇవ్వకుండా కేవలం ఉత్తరాదివారికే భారతరత్న అవార్డు ప్రకటించటం అన్యాయమని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా ఆరోపించారు. బుధవారం లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీహార్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కర్పూరి ఠాకూర్‌గారి సేవలను గుర్తించి, ఆయన శత జయంతి సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఆయనకు భారతరత్న ప్రకటించటం హర్షణీయమన్నారు. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, పేదలకు ఎన్నో సేవలు అందించిన ఎన్టీఆర్‌కు భారత రత్న ఇవ్వాలని గత శతాబ్ది కాలంగా డిమాండ్ చేస్తూ ఉంటే పట్టించుకోకుండా నామమాత్రంగా ఆయన శతజయంతికి స్టాంపు విడుదల చేసి, చేతులు దులుపుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాన కార్యదర్శులు నల్లెల్ల కిషోర్, పి.బాలరాజ్‌గౌడ్, లీగల్‌సెల్ అధ్యక్షులు కే.పరశురాం, యాదగిరిరావు పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలి

**ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**


సమస్యలపై స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరం

కెపిహెచ్‌బి కాలనీ, జనవరి 24, ప్రభాతవార్త : కూకట్‌పల్లి నియోజకవర్గంలోని బేగంపేట డివిజన్ మాతాజీ నగర్‌లో గత వారం రోజులుగా డ్రైనేజీ వాటర్ పొంగిపొర్లడంతో స్థానికంగా ఉన్న ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే సమస్య ను పరిష్కరించాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. బేగంపేట్ కార్పొరేటర్ మహేశ్వరి శ్రీహరితో కలిసి బుధవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాతాజీ నగర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాతాజీ నగర్‌లో డ్రైనేజీ పొంగిపొర్లడంతో సమస్యలు పరిశీలించి మాతాజీ నగర్‌కు సనత్‌నగర్‌పై భాగంలో ఉండడం వల్ల పై నుండి వస్తున్న నీరు, డ్రైనేజీ నీళ్ళు క్రింది భాగంలో నిలిచిపోతుందని, అదేవిధంగా డ్రైనేజీ సమస్యలు ఎదురవుతున్నాయని అన్నారు. వాటర్ వర్క్స్ అధికారులు ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడుతూ సగభాగం వరకు పైప్‌లైన్ ఏర్పాటు చేశామని మిగిలిన భాగం నూతన పైప్‌లైన్‌లను ఏర్పాటు చేసి సత్వరమే సమస్యను పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అధికారులు, వాటర్‌వర్క్స్ అధికారులు, సురేష్‌యాదవ్, రాజయ్యలు పాల్గొన్నారు.

## దొంగతనాలకు పాల్పడున్న వ్యక్తి అరెస్ట్

పేట్‌బషీరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త : దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తిని బుధవారం పేట్ బషీరాబాద్ పోలీసుల అరెస్ట్ చేశారు. పేట్ బషీరాబాద్ ఇంచార్జీ ఏసీపీ వెంకట్‌రెడ్డి తెలిపిని వివరాల ప్రకారం ఈ నెల 12వ తేదీన కుత్బుల్లాపూర్ పద్మానగర్ ఫేస్2 ప్రాంతానికి చెందిన శ్రీను ఇంట్లోని బీరువాలో ఉన్న నగదును గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి చోరీ చేశారు. బాధితుడు పోలీస్ స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా మహారాష్ట్ర నాందేడ్ ప్రాంతానికి చెందిన మహ్మద్ ఓమర్ (56)గా గుర్తించారు. పోలీసుల తమదైన శైలిలో నిందితుడిని విచారించగా భాదితుడి ఇంట్లో చోరికి పాల్పడింది వాస్తవమేనని తేలింది. దొంగలించిన సొమ్ములో రూ.6,97,500 రికవరి చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. కాగా నిందితుడిపై గతంలో 13 కేసుల్లో ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో కేసులు నమోదు కాగా, బెయిల్‌పై బయటకు వచ్చి తిరిగి దొంగతనాలకు పాల్పడుతున్నాడు. ఈ సమావేశంలో ఏసీపి వెంకట్‌రెడ్డితో పాటు పేట్ బషీరాబాద్ సిఐ ప్రశాంత్, డిఈ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం


జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకుని మధురానగర్ మహిళా శిశు సంక్షేమశాఖ కార్యాలయంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న చిన్నారులు

యూసుఫ్ గూడ, జనవరి 24, ప్రభాత వార్త : జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకుని మధురా నగర్‌లోని మహిళా శిశుసంక్షేమ శాఖ కమిషనరేట్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. శిశువిహార్, సర్వీస్ హోం, చిల్డ్రన్స్ హోంకు సంబంధించిన బాలికలు కీబోర్డ్ వంటి వాయిద్యాలు వాయించటం పాటలు పాడటం నృత్యం చేయడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. శిశువిహార్‌లో చిన్నపిల్లలు పియానో సంగీతంతో అందరిని మంత్ర ముగ్దుల్ని చేశారు. ఈ వేడుకలకు రీజనల్ జాయింట్ డైరెక్టర్ మోతీ, ఎంఎస్‌పి సెక్రటరీ చంద్రశేఖర్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ శైలజ, జిల్లా సంక్షేమ అధికారి, జిల్లా మహిళా శిశుసంక్షేమశాఖ ఎస్సీ అక్కేశ్వర్‌రావు జోతీ ప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు. 202223 విద్యాసంవత్సరంలో వివిధ విభాగాలలో టాపర్లుగా నిలిచినవారికి నగదు బహుమతులు అందజేశారు. అదేవిధంగా డ్రాయింగ్, ఎస్సే రైటింగ్ కాంపిటీషన్స్ నిర్వహించి ప్రతిభకనపరిచిన వారికి సర్టిఫికెట్లను, జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా సాధికారత కేంద్రం, సీడీపీవోలు, సూపర్‌వైజర్లు, హోం ఇంచార్జ్‌లు, విద్యార్థులు, ఐసీపీఎస్, ఐసీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కర్ణాటక, లలిత, జానపద, సినీ సంగీతానికి ఎంతో ప్రాధాన్యత

**ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఓలేటి పార్వతీశం**



చిక్కడపల్లి, జనవరి 24 ప్రభాతవార్త: కళా ప్రపంచంలో కర్ణాటక, లలిత, జానపద, సినీ సంగీతానికి ఎంతో ప్రాధాన్యత ఉందని ప్రసారప్రవీణ, ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఓలేటి పార్వతీశం అన్నారు. బుధవారం రాత్రి రాగరాగిణి సాహితీ సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాలలిత కళావేదికలో 'అంతారామయయం' పేరుతో రాగరాగిణి భక్తబృందంచే భక్తిగీతాలాపన కార్యక్రమం, సీనియర్ కీబోర్డు వాద్య కళాకారులు బిఎస్.సత్యదేవ్‌కు ఆత్మీయంగా సత్కరించే కార్యక్రమం నిర్వాహక సంస్థ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.వి.రమణకుమారి, ఎం.వి.సుబ్బలక్ష్మి ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరై డాక్టర్ ఓలేటి పార్వతీశం సత్యదేవ్‌ను సత్కరించి అభినందించి ప్రసంగించారు. ఈ రంగంలో సత్యదేవ్ ఎంతో గొప్ప ప్రతిభను కనబరిచారన్నారు. ఒక సీనియర్ ఆర్టిస్ట్‌గా కీబోర్డు వాద్య, హార్మోనియం వంటి వాద్యాలలో పట్టు సాధించి సినీ,లలిత, భక్తి గీతాలకు న్యాయం జరిగే విధంగా సత్యదేవ్ కృషి చేశారన్నారు. కార్యక్రమంలో అంతర్యాతీయ గానకళారత్న చింతలపూడి త్రినాథరావు, త్యాగరాయ గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్ధనమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఛలో ఢిల్లీ కార్యక్రమం విజయవంతం చేయాలి

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య**


సమావేశంలో అభివాదం చేస్తున్న ఆర్.కృష్ణయ్య, వీ.హనుమంతరావు, కోలా జనార్ధన్ తదితరులు

ముషీరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త: ఫిబ్రవరి 5, 6 తేదీలలో ఛలో ఢిల్లీ పేరుతో పార్లమెంట్ వద్ద చేపడుతున్న భారీ ప్రదర్శనలో బీసీలంతా పాల్గొని విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య పిలుపునిచ్చారు. బుధవారం బషీర్‌బాగ్‌లోని దేశోద్ధారక భవన్‌లో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరై ఆర్.కష్ణయ్య మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 76 సంవత్సరాలు గడిచినప్పటికీ బీసీలకు అన్ని రంగాలలో ఇంకా అన్యాయం జరుగుతూనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలకు న్యాయం జరగాలంటే అది బీసీ రాజ్యా ధికారంతోనే సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య దేశంలో అన్ని కులాలకు, సామాజిక వర్గాలకు వారి వారి జనాభా ప్రకారం వాటా ఇవ్వాలని, అప్పుడే దేశంలో సమన్యాయం, సమైక్యత, సమగ్రత ఉంటుందని అన్నారు. ఈ సమావేశంకు గౌరవ అధ్యక్షులుగా హాజరైన మాజీ ఎంపీ, కాంగ్రెస్ సీనియర్‌నేత వీ.హనుమంతరావు మాట్లాడుతూ బీసీలంతా కులాలుగా విడిపోకుండా ఐక్యంగా పోరాడి హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం బీసీ సంక్షేమ సంఘం యూత్ వింగ్ జాతీయ అధ్యక్షునిగా గవ్వల భరత్‌కుమార్‌ను నియమిస్తూ ఆర్.కృష్ణయ్య నియామకపత్రం అందచేశారు. కోలా జనార్ధన్‌రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, నాయకులు రాజేందర్, సుధాకర్, మహేందర్, లాల్‌కృష్ణ, అంజి, నందకిషోర్, జయంతిగౌడ్, కరుణశ్రీ, వెంకన్న కృష్ణయాదవ్, శరత్‌గౌడ్, బెల్లం మాధవి తదితరులు పాల్గొన్నారు.

# కవులున్న సమాజం చైతన్యవంతంగా వెల్లివిరుస్తుంది

**విద్యా, బిసి సంక్షేమశాఖల ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం**


అప్పాజోస్యుల పద్యావలోకనం ఆవిష్కరిస్తున్న బుర్రా వెంకటేశం, కొలకలూరి ఇనాక్, రఘురామ్

రవీంద్రభారతి, జనవరి 24 ప్రభాతవార్త : ఎక్కడైతే ఎక్కువమంది కవులు, సాహిత్యవేత్తలు ఉంటారో ఆ సమాజం చైతన్యవంతంగా వెల్లివిరుస్తుందని తెలంగాణ రాష్ట్ర విద్యా, బిసి సంక్షేమశాఖల ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం అన్నారు. పద్యకవి అనుమాండ్ల భూమయ్య రచనలు, శైలి, విధానం సులువుగా చెప్పేవిషయం సూటిగా పూర్తి అవగాహనతో చేస్తూవుంటారని, తన సమవుజ్జీలైన ప్రముఖ పద్యకవి అప్పాజోస్యుల సత్యనారాయణ పద్యావలోకనం గురించి వ్రాయడం పద్య, సాహితీసేవలను ప్రస్ఫుటం చేస్తాయన్నారు. పిల్లలకు మాతృభాష అభ్యాసం చాలా అవసరమని, తద్వారా వారిలో పద్యాలు, వచనాలు వ్రాయాలన్న జిజ్ఞాస పెరుగుతుందని ఉద్బోధించారు. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో కిన్నెర ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో ఆచార్య మల్లాప్రగడ శ్రీమన్నారాయణమూర్తి సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర విద్యా, బిసి సంక్షేమశాఖల ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం విశిష్ట అతిథులు పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్, ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి, డా. ఏల్చూరి మరళీధరరావు, ఆచార్య అనుమాండ్ల భూమయ్య, సంస్థ కార్యదర్శి మద్దాళి రఘురామ్ తదితరులతో కలిసి ప్రముఖ పద్యకవి ఆచార్య అనుమాండ్ల భూమయ్య రచించిన అప్పాజోస్యుల పద్యావలోకనం పుస్తకాన్ని ఆవిష్కరించి రచయిత భూమయ్యను ఘనంగా సత్కరించి ఎంతగానో అభినందించారు.

## 26 నుంచి సిఎం కప్ ఫుట్‌బాల్ టోర్నమెంట్

కంటోన్మెంట్, జనవరి 23ప్రభాతవార్త: తిరుమలగిరిలోని యునిటీ స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఈనెల 26 నుంచి ఫిబ్రవరి 4వ తేదీ వరకు తిరుమలగిరిలోని ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో సిఎం కప్ ఫుట్‌బాల్ టోర్న మెంట్స్ నిర్వహించనున్నట్లు స్పోర్ట్స్ అకాడమీ ప్రతినిధులు జయ్ ప్రకాశ్, రేమండ్ హెడ్ వర్డ్, ఫుట్‌బాల్ మాజీ ఇండియన్ మాజీ క్యాప్టెన్ విక్టర్ అమల్ రాజ్‌లు తెలిపారు. మైనంపల్లి సహకారంతో ఈ ఫుట్‌బాల్ టోర్నమెంట్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఫుట్‌బాల్ టోర్నమెంట్స్‌లో నగరంలోని 12 టీమ్‌లు పాల్గొంటున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అకాడమీ ప్రతినిధులు ప్రతీప్ శీలన్, బర్నార్డ్, మైఖేల్ పాల్గొన్నారు.



అగంతకుల విషప్రయోగంతో ఎండిన నారు మడిని చూపిస్తున్న రైతు బుడ్డగోల్ల నర్సింహులు

## వరినారు మడిపై విషప్రయోగం

### రూ.2.50లక్షలపైగా నష్టం

### దిక్కుతోచని స్థితిలో అన్నదాత కుటుంబం

**నందిగామ, జనవరి 24, ప్రభాతవార్త** నోడికాడి ముద్ద చేజారినట్లు నాటుకు సిద్దమైన వరినారు మండిపై గుర్తుతెలియని ఆగంతకులు విషప్రయోగం చేయడంతో నారుపూర్తిగా ఎండిపోయి రైతు దిక్కుతోచని స్థితిలో పడ్డాడు. ఆలస్యంగా వెలుగు చూసిన ఈ సంఘటన నందిగామ మండల కేంద్రానికి చెందిన రైతు బుడ్డగోల్ల నర్సింలుకు చెందిన వ్యవసాయ పొలంలో చోటుచేసుకుంది. బాధిత రైతు నరసింహులు చెప్పిన కథనం ప్రకారం బస్తీగూడెంలో ఉన్న సర్వేనెంబర్ 1302 గల భూమిలో 3 ఎకరాల భూమి ఉంది. యాసంగి వరిపైరు కోసం రాజేంద్రనగర్ వెళ్లి ఆర్ఎన్ఆర్ రకం వరి బ్యాగు రూ. 1167 చెల్లించి తూకం పోసినట్లు తెలిపాడు. నారుమడి ఏపుగా పెరగడంతో వరినారు కరియడ్ చేసి సిద్ధం చేశాడు, దైవ దర్శనార్థం నర్సింలు శబరిమ వెళ్లి నాలుగు రోజుల తరువాత ఇంటికొచ్చాడు. సాయంత్రం వ్యవసాయ పొలానికి వచ్చి చూడగా నారుమడి ఏండి ఉండడాన్ని చూసి కన్నీరుమున్నీరయ్యారు. వరి నారుసాగు చేసి ఉంటే యాసంగి పంట చేతికొచ్చేదని సుమారు రెండువందల బ్యాగులు పండించే వాడినని చెప్పారు. విషప్రయో గంతో సుమారు రెండున్నర లక్షలకు పైగా నష్టం వచ్చిందని బోరుమన్నాడు. ఎవరోగుర్తుతెలియని వ్యక్తులు కావాలనే నారుమడిపై విషప్రయోగం చేసిఉంటారని అనుమానాలు వ్యక్తం చేస్తున్నాడు. ఈ సంఘటనపై న్యాయం కోసం వ్యవసాయ అధికారులకు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.

## క్రీడల్లో నందిగామకు వన్నెతెచ్చిన రైతుబిడ్డ రాంరెడ్డి

### పరామర్శించిన విక్టరీ స్పోర్ట్స్ క్లబ్ మేనేజర్లు



రాంరెడ్డిని పరామర్శస్తున్న విక్టరీ స్పోర్ట్స్ క్లబ్ మేనేజర్లు

**నందిగామ, జనవరి 24, ప్రభాతవార్త** గత కొన్ని రోజులుగా తీవ్ర అస్వస్థకు గురై ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన నందిగామ రైతు బిడ్డ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు జిల్లెల్ల రాంరెడ్డిని బుధవారం విక్టరీ స్పోర్ట్స్ క్లబ్ మేనేజర్లు ఉప్పల శ్రీనివాస్ గుప్తా బుయ్యని కృష్ణ యాదవ్‌లు పరామర్శించారు. ఎంతో మంది యువకులను క్రీడాకారులుగా తీర్చిదిద్ది మరి ఎంతో మంది నిరుద్యోగ యువతీ యువకులకు స్థానిక పరిశ్రమలలో ఉపాధి అవకాశాలు కల్పించి వారి జీవితాల్లో వెలుగులు నింపిన యాజీ ఐఎన్టీయూసి కార్మిక నేత జిల్లెల్ల రాంరెడ్డి గత కొన్ని రోజులుగా తీవ్ర అస్వస్థతకు గురికావడం బాధాకరమన్నారు. ఈ సందర్భంగా రాంరెడ్డి ఆరోగ్య పరిస్థిలను అడిగి తెలుసుకున్నారు. రాంరెడ్డి ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని వారు భగవంతుడిని వేడుకున్నారు.

## ఆమనగల్లు పోలీస్‌స్టేషన్‌లో గుర్తు తెలియని మహిళ

**ఆమనగల్లు, జనవరి24, ప్రభాతవార్త:** ఆమనగల్లు పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం గుర్తు తెలియని మహిళను ఆదీనంలోకి తీసు కున్నట్లు ఎస్సై బాల్‌రాంనాయక్ తెలిపారు. స్థానిక బస్‌స్టాండ్ ఆవర ణలో అయోమయంగా తిరుగుతుండగా, స్థానికుల సమాచారం మేర కు ఆమెను ఆధీనంలో తీసుకుని విచారించామన్నారు. విచారణలో ఎటువంటి విషయాలు తెలియరాలేదని, ఆమెకు మరుపు సమస్య ఉన్నట్లు గుర్తించి, ఆమె పేరు సత్యమ్మగా గుర్తించినట్లు ఆయన వివ రించారు. ఏదైన పోలీస్‌స్టేషన్‌లో మిస్సింగ్ కేసు ఉంటే ఆమనగల్లు పోలీ స్‌స్టేషన్, 8712663340ను సంప్రదించాలని ఎస్సై బాల్‌రాంనాయక్ తెలిపారు.

## పార్టీకి కట్టుబడి పనిచేసే వారికే నామినేటెడ్ ఇవ్వాలి

**ఆమనగల్లు, జనవరి24, ప్రభాతవార్త:** త్వరలో భర్తీ చేసే నామినేటెడ్ పోస్టులను పార్టీకే కట్టుబడి పనిచేసే వారికే ఇవ్వాలని యువజన కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎంగలి ప్రసాద్ అన్నారు. పైరవీలకు తలొగ్గకుండా పార్టీ సిద్ధాంతాలకు లోబడి నడుచుకునే వారికే పదవులు అప్పగించాలని ఆయన పార్టీ పెద్దలను కోరారు. బుధవారం ఆమనగల్లు పట్టణంలో ఎంగలి ప్రసాద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ శతాబ్దా చరిత్ర కల్గిన పార్టీగా ఆయన అభివర్ణించారు. ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో నామినేటెడ్ పదవులను దక్కించుకునేందుకు కొంతమంది పైరవీలకు తెర లేపుతున్నారని, ఇలాంటి వారికి పదవులు అప్పగిస్తే పార్టీకి నష్టం వాటిల్లుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో కొంతమంది పార్టీ శ్రేణులు ఎన్నో ఒడిదుడుకులు తట్టుకుని పార్టీకి పనిచేశారని, వారి నేపథ్యంను పరిగణలోకి తీసుకుని పదవులు కట్టబెట్టాలని ప్రసాద్ కోరారు. కాంగ్రెస్ పార్టీ మాజీ మండలాధ్యక్షుడు దివంగత నేత ఎంగలి లక్ష్మయ్య వారసత్వంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎల్లవేళలా కృషి చేస్తానని ఎంగలి ప్రసాద్ తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**మేడ్చల్, జనవరి 24, ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం మెదక్ జిల్లా, తూప్రాన్‌కు చెందిన శ్రీనాథ్ (35) తన స్నేహితుడితో కలిసి మేడ్చల్ నుండి తూప్రాన్ వైపు ద్విచక్రవాహనంపై బుధవారం వెళుతున్నాడు. ఈ క్రమంలో పట్టణ పరిధిలోని ముకుంద్ దియేటర్ వద్ద 44వ జాతీయ రహదారిపై వెనుక నుంచి వచ్చిన లారీ డీ కొట్టింది. ఈ ప్రమాదంలో వాహనం వెనుకాల కూర్చున్న శ్రీనాథ్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు మేడ్చల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## యువతి అదృశ్యం కేసు నమోదు

**ఆదిభట్ల జనవరి24, ప్రభాతవార్త :** యువతి అదృశమైన ఘటన ఆదిభట్ల పోలిస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరణ ప్రకారం ఆదిభట్ల మున్సిపాలిటీలోని కొంగరకలాన్ గ్రామంలో పుణే నుంచి వలస వచ్చి నివాసముంటున్న చత్రియ (22) యువతీ తన కుటుంబంతో కలిసి నివాసం ఉంటున్నారు. అయితే సోమవారం యువతి ఇంట్లో సరుకులు తీసుకొచ్చేందుకు తక్కుగూడలోని సంతకు వెళ్లింది. ఎంతసేపటికి ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెంది పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## ఆదిభట్లలో ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం

**ఆదిభట్ల, జనవరి 24, ప్రభాతవార్త:**

ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని అదిభట్ల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ వర్కాల పరమేష్ ఆధ్వర్యంలో జాతీయ బాలికల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం బాలికలతో కేక్ కట్ చేయించి, ప్రోత్సహకంగా బహుమతులు అందజేశారు.

# నాగర్‌కర్నూల్ పార్లమెంట్

# టిక్కెట్టు కోసం జగన్ ప్రయత్నం?

**కాంగ్రెస్ పార్టీలో సీనియర్ దళిత నాయకుడిగా గుర్తింపు**

**ఏఐసీసీ ట్రైనింగ్ కో-ఆర్డినేటర్‌గా పార్టీలో గట్టి పట్టు**

**పార్టీ పెద్దలతో ఎప్పటికప్పుడూ మంతనాలు**



కాంగ్రెస్ పార్టీరాష్ట్రవ్యవహారాల ఇంచార్జీ దీపాదాస్ మున్షీకి తన బయోడేటాను అందిస్తున్న దృశ్యం (ఫైల్)

**ఆమనగల్లు, జనవరి24, ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానం (ఎస్సీ రిజర్వుడ్) నుండి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసేందుకు ఏఐసీసీ ట్రైనింగ్ కోఆర్డి నేటర్, ప్రముఖ న్యాయవాది మల్లెపల్లి జగన్ ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తుంది. పార్ల మెంట్ ఎన్నికల సమయం సమీపిస్తున్న తరుణంలో పార్టీ టిక్కెట్టు దక్కిం చుకునేందుకు న్యాయవాది జగన్ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ పార్టీ పెద్దలను ప్రసన్నం చేసుకుంటున్నట్లు వినికిడి. దశాబ్దన్నర కాలంగా పార్టీ కార్యక్రమాలలో జగన్ చురుకుగా పాల్గొంటూ పార్టీలోని వివిధ హోదాలో పనిచేస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందారు. మాదిగ సామాజిక వర్గంకు చెందిన జగన్ నా గర్‌కర్నూల్ జిల్లా దళిత కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఐసీసీ ట్రైనింగ్ కోఆర్డినేటర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. కాగా నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానం నుండి బరి లో నిలిచేందుకు కాంగ్రెస్ పార్టీ టిక్కెట్టు కోసం ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నట్లు పార్టీలో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఏఐసీసీ పెద్దల ఆశీర్వాదం పొందేందుకు ఆయన తరచూ ఆశాఖ విభాగం నేతలను కలుసుకుంటూ తన మనస్సులోని మా టను వెళ్ళ బుచ్చినట్లు సమాచారం. కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల తెలంగాణ రాష్ట్ర ఇంఛార్జి దీపాదాస్ మున్షీని జనవరి రెండవ వారంలో కలుసుకుని తన మనోగతాన్ని వ్యక్తం చేసినట్లు తెలుస్తుంది. అలాగే రాష్ట్ర మంత్రులు, ఇతర ముఖ్య నేతలను కలుసుకుని వారి మద్దతు పొందేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తుంది. గడ్డు పరిస్థితులలో కూడా కాంగ్రెస్ పార్టీని వీడకుండా పార్టీ బలోపేతం కోసమే కృషి చేశానని, కల్వకుర్తి నియోజకవర్గంతోపాటు నాగర్‌కర్నూల్ జిల్లాలో కూడా విశేషంగా కృషి చేసినట్లు, పార్టీలో అన్ని వర్గాలతో తనకు మంచి సంబంధాలు ఉన్నాయని జగన్ వారితో అంటున్నట్లు తెలుస్తుంది. ఎస్సీ రిజర్వేషన్ కల్గిన నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానం తనకే కేటాయించాలని ఆయన వారితో చెప్పి తన మనోగతాన్ని వ్యక్త పరిచినట్లు వినికిడి. కాగా ఎట్టి పరిస్థితులలోనైన ఈసారి కాంగ్రెస్ పార్టీ బీఫారం సాధించి పార్లమెంటు ఎన్నికల బరిలో నిలవాలనే కృతని శ్చయంతో పావులు కదుపుతున్నట్లు పార్టీకి చెందిన ఆయన మద్దతుదారులు బహి రంగంగా చెబుతున్నారు. టిక్కెట్టు దక్కుతుందనే మీమాంసతో జగన్ ఇప్పటికే ఆయన సామాజిక వర్గాన్ని సంప్రదిస్తూ వారిని ఏకతాటి మీదికి తీసుకువచ్చి మద్దతు కూడబెడుతున్నట్లు తెలుస్తుంది. ఏఐసీసీ ట్రైనింగ్ కోఆర్డినేటర్‌గా పదవి బాధ్యతలు నిర్వర్తిస్తున్న జగన్‌కు కాంగ్రెస్ పార్టీలోని కేంద్ర, రాష్ట్ర విభాగంలోని పెద్దలతో గట్టి పరిచయాలు ఉన్నాయని, అదే విశ్వాసంతో ఆయన నాగర్‌కర్నూల్ టిక్కెట్ ఆశించి అందుకనుగుణంగా ప్రయత్నాలు చేస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పరిధిలోని వనపర్తి, గద్వాల, అలంపూర్, నాగర్ కర్నూల్, అచ్చంపేట, కల్వకుర్తి, కొల్లాపూర్ నియోజకవర్గాల ముఖ్య నేతలతో తర చూ టచ్‌లో ఉంటూ వారి మద్దతు పొందేందుకు ఇప్పటికే మల్లెపల్లి జగన్ వ్యూ హాత్మకంగా వ్యవహరిస్తున్నట్లు పార్టీలో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి.

## ఐఎస్ఎల్ వ్యక్తిగత ఛాంపియన్‌షిప్‌ను సొంతం చేసుకున్న చేవెళ్ల విద్యార్థినులు

**మొయినాబాద్, జనవరి 24 ప్రభాతవార్త:** ఏడవ ఇంటర్ సొసైటీ లీగ్ (ఐఎస్ఎల్) గేమ్స్ 2023 24లో వ్యక్తిగత ఛాంపియన్‌షిప్‌ను చేవెళ్ల పాఠశాల విద్యార్థినులు కైవసం చేసుకున్నారు. ఈ నెల 17 నుంచి 20 వరకు ఆదిలాబాద్ జిల్లాలోని ఉట్నూర్‌లో తెలంగాణ సాంఘిక సంక్షేమ విద్యా సంస్థ, గిరిజన విద్యా సంస్థ, మైనార్టీ విద్యా సంస్థ, మహాత్మాగాంధీ జ్యోతిభా పూలే విద్యా సంస్థ, కస్తూర్బా విద్యా సంస్థ వంటి ఐదు విద్యా సంస్థలు ఈ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొన్నాయి. అండర్ 17 కబడ్డీ పోటీలలో చేవెళ్ల పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని కె.అంజలి జట్టు ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకాన్ని కైవసం చేసుకుంది. అథ్లెటిక్స్ అండర్ 14 విభాగంలో 7వ తరగతి విద్యార్థిని వైష్ణవి 100 మీటర్ల విభాగంలో ప్రథమ స్థానాన్ని, 4 ఇన్‌టు 100 రిలే ప్రథమ స్థానంలో నిలిచి వ్యక్తిగత చాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకుంది. ఈ విజయానికి గాను స్పోర్ట్స్ అధికారి రామ్ లక్ష్మణ్‌కి, అంజలి, వైష్ణవిలకు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల కార్యదర్శి నవీన్ నికోలస్, హెచ్ఆర్ఆర్ వెస్ట్ రీజియన్ ఆర్‌సిఓ డా.శారద వెంకటేష్, పాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవి, ఉపాధ్యాయ బృందం ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## రమేష్ కుటుంబానికి ఎంపి రంజిత్‌రెడ్డి పరామర్శ



రమేష్ కుటుంబాని పరామర్శించిన చేవేళ్ళ ఎంపీ రంజిత్‌రెడ్డి, వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు అనంద్, మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి

**కోట్‌పల్లి, జనవరి 24, ప్రభాతవార్త;** కోట్‌పల్లి మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు తమ్మలి రమేష్ కూమారుడు గత కొద్ది రోజుల క్రితం బైక్ యాక్సిడెంట్లో తీవ్ర గాయాలు కావడంతో బుధవారం నాడు చేవేళ్ళ ఎంపీ రంజిత్‌రెడ్డి, వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు అనంద్, తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డిలు అయన ఇంటికి వేళ్ళి ఆరోగ్య పరిస్థితి తెలుసుకోని మంచి వైద్యాన్ని అందించి త్వరగా కోలుకోవాలని తగిన సూచనలు చేసి అయన కుటుంబాని పరామర్శించారు. ఈకార్యక్రమంలో కోట్‌పల్లి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పరి మహేందర్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పతాంగె పాండు, రవిగౌడ్, రాములు, తదితరులు పాల్గోన్నారు,

## బాలికల హక్కులను కాపాడేందుకు ప్రతిఒక్కరు కృషి చేయాలి : వెంకటేష్



కెజిబివి పాఠశాలలో వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

**పెద్దేముల్, జనవరి 24, ప్రభాతవార్త:** బాలికల హక్కులను కాపాడేందుకు ప్రతిఒక్కరు కృషిచేయాలని బాలల సంక్షేమ సమితి చైర్మెన్ వెంకటేష్ అన్నారు. బాలికల సంక్షేమ సమితి, మిషన్ వాత్సల్య పథకం అధ్వర్యంలో బుదవారం పెద్దేముల్ మండలం మారెపల్లి కస్తూర్బాగాంధి బాలికల విద్యాలయంలో జాతీయ బాలికల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా చైర్మెన్ వెంకటేష్, సభ్యులు ధనసిరి ప్రకాష్ మాట్లాడుతూ సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తు, బాలుర, బాలికల మధ్య అసమానతలను దూరంచేసేలా ప్రజల్లో అవగాహన కలిగిం చేందుకు జరుపుతున్నదే ఈ ప్రత్యేక దినోత్సవమని అన్నారు. ఈ పథకం ముఖ్య లక్ష్యం భారతదేశ బాలికలకు అండగా ఉంటామని చెబుతు, వారికి అవకాశాలు అందించడం, ఆడపిల్లల హక్కులపై అవగాహన కల్పించడమని అన్నారు. బాలికల విద్య, ఆరోగ్యం, పోషణపై అవగాహన పెంచడమేనని అన్నారు. ఆడపిల్లల పట్ల వివక్షకు తావులేకుండా ప్రతిఒక్కరు కృషి చేసి నప్పుడే, ఆడా, మగా మద్య వ్యత్యాసాలు తొలగిపోతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలికల సంక్షేమ సమితి సభ్యులు సంగమేశ్వర్, కేజిబివి ప్రత్యేక అధికారి రాజేశ్వరి, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ సిబ్బంది లక్ష్మన్, వనమాల, వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక తెలంగాణ సాధనలో ఉద్యమకారుల పాత్ర కీలకం

**షాబాద్, జనవరి 24, ప్రభాతవార్త :** ప్రత్యేక తెలంగాణ సాధనలో ఉద్యమకారుల పాత్ర కీలకమని టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొ. కోదండరాం అన్నారు. బుధవారం ఉద్యమకారుల సంఘం నాయకులు నగరంలో కోదండరాం నివాసంలో ఆయనను కలిసి ఫిబ్రవరి 4న ఆది వారం చేవెళ్ల పార్లమెంట్ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం తరపున కృతజ్ఞత సభకు రావాలని ఆహ్వానించడం జరిగింది. ఆయనను కలిసిన వారిలో ఉద్యమకారుల ఫోరం పార్లమెంట్ ఇంచార్జీ యాలాల మహే శ్వర్‌రెడ్డి, ఉద్యమకారుల ఫోరం షాబాద్ మండల అధ్యక్షులు కుమ్మరి చెన్నయ్య, చేవెళ్ల అధ్యక్షుడు మల్లేష్, మొ యినాబాద్ అధ్యక్షులు మహిపాల్, శంకర్‌పల్లి అధ్యక్షులు ఆశోక్, నాయకులు రామకృష్ణ, శివకుమార్, జేఏసీ నాయకులు తదితరులు ఉన్నారు.



కోదండరాంకు ఆహ్వాన పత్రం అందజేస్తున్న ఉద్యమకారులు

## రోడ్డు నిబంధలకనుగుణంగా వాహనాలు నడుపాలి



అవగాహన కల్పిస్తున్న రోడ్డు ట్రాన్స్‌పోర్టు విశ్రాంత అధికారి విజయ్‌పాల్‌రెడ్డి

**మేడ్చల్, జనవరి 24. ప్రభాతవార్త :** వాహనదారులు రోడ్డు నిబంధనలు పాటించి, సు రక్షితంగా గమ్యానికి చేరుకోవాలని రోడ్డు ట్రాన్స్‌పోర్టు విశ్రాంత అధికారి విజయ్ పాల్‌రెడ్డి అన్నారు. మేడ్చల్ పట్టణంలోని స్ఫూర్తి కళాశాలలో రక్షణ రోడ్ సేఫ్టీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రహదారి భద్రతపై బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు వాహనాన్ని సక్రమంగా నడుపడడంతో పాటు రోడ్డు నిబంధ నలను పాటించడం అతి ముఖ్యమని అన్నాడు. డ్రైవింగ్ లైసెన్ తీసుకున్న తర్వాతనే వాహనాలను నడిపించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పకుండా ధరించాలని సూచించారు. అతి వేగము, ర్యాష్ డ్రైవింగ్ ప్రమాదకర మని, నిర్లక్ష్య డ్రైవింగ్‌తోనె ప్రమాదాలు అధికంగా జరుగుతున్నా యని తెలిపారు. విద్యార్థులు రోడ్డు నిబంధనలక నుగు ణంగా నడుచుకోవాలన్నాడు. కళాశాల యాజమాన్య సభ్యులు కమలాకర్‌రెడ్డి, దేవరాజ్, గణేష్, సత్యనారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీ వ్యక్తి మృతి

**కీసర, జనవరి24, ప్రభాతవార్త:** గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన కీసర పోలీస్‌స్టేషన్ పరిధిలో బుదవారం జరిగింది. సిఐ వెంకటయ్య తెలిపిన వివరాల ప్రకారం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని సత్యనారాయణ కాలనీలో నివాసం ఉండే సత్తర్ అహ్మద్ సిద్ధిఖ్ (56) అంకిరెడ్డిపల్లి గ్రామంలో ఉన్న ఫ్రీ కాస్ట్ వాల్స్‌లో ఉద్యోగం చేస్తున్నాడు. రోజు మాదిరిగానే పనికి వెళ్లి వస్తుండగా కీసరగుట్టకు వెళ్లే దారిలో గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య పిల్లలు ఉన్నారు. మృత దేహన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ కేసును సిఐ వెంకటయ్య ఆద్వర్యంలో ఎస్ఐ వెంకటేష్ దర్యాప్తు చెందుతున్నారు.

## మహిళలు ఆర్థికంగా ఎదగాలి : ఎస్‌బిఐ జనరల్ మేనేజర్



స్వయం సహాయక సంఘాలకు రుణాలను అందజేస్తున్న ఎస్‌బిఐ జనరల్ మేనేజర్ మంజుశర్మ

**కీసర, జనవరి24, ప్రభాతవార్త:** మహిళలు అన్ని రంగాల్లో ఆర్థికంగా ఎదగాలని ఎస్‌బిఐ జనరల్ మేనేజర్ మంజుశర్మ అన్నారు. కీసర రైతు వేదిక ప్రాంగణంలో బుదవారం ఎస్‌బిఐ బ్యాంకు వారి ఆద్వర్యంలో మెగా ఋణమేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ఆమే మాట్లాడుతూ ఉత్పత్తి రంగంలో ముందుకు వచ్చి బ్యాంకుల నుండి రుణాలు పొందాలని చెప్పారు. మేడ్చల్ డిఆర్‌డిఓ పద్మజారాణి మాట్లాడుతూ మహిళా సంఘాలు బ్యాంకుల నుండి తీసుకునే ఋణాలు ఉత్పత్తి రంగంలోనే కాకుండా మీ పిల్లల చదువుల కోసం కూడా ఋణాలు వినియోగించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బిఐ చీర్యాల బ్రాంచ్ కింద 62 సంఘాలకు ఐదు కోట్ల ఋణాలు, ఎస్‌బిఐ కీసర బ్రాంచ్ కింద 60 సంఘాలకు ఐదు కోట్ల ఋణాలు, ఎస్‌బిఐ ఘట్‌కేసర్, కొర్రెముల బ్రాంచ్ కింద ఐదు కోట్ల ఋణాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. మొత్తం 180 సంఘాలకు 15 కోట్ల ఋణాలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిజిఎం జెన, రీజనల్ మేనేజర్ విజయసారధి, చీర్యాల మేనేజర్ కిరణ్‌కుమార్, కీసర, మేనేజర్ వేణు, ఘట్‌కేసర్ మేనేజర్ అకాంక్ష, కొర్రెముల మేనేజర్ అనురుధ్, డిపిఎం ప్రభాకర్, లత, ఏపిఎంలు సంతోష్, తవురియా నీయక్, సీసీలు విఓలు, స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే హక్కుల సమానత్వం సాధ్యం: అంగన్‌వాడి టీచర్



విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేస్తున్న భారతి, తదితరులు

**చేవెళ్ల, జనవరి 24 ప్రభాతవార్త :** ఆడపిల్లలు ఉన్నత విద్యను పొందితేనే హక్కుల సమానత్వం సాధ్యమని అంగన్‌వాడి టీచర్ భారతి అన్నారు. బుధవారం చేవెళ్ల మండల పరిధిలోని ఖానాపూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...బాలికల సంరక్షణలో భాగంగా ప్రభుత్వం చైల్డ్‌లైన్ ఆధ్వర్యంలో 1098ను ప్రవేశపెట్టిందని, బాలికలకు ఎటువంటి ఆపద ఏర్పడినా1098, 100కు సమాచారం అందిస్తే వెంటనే సంబంధిత సిబ్బంది సాయాన్ని, న్యాయాన్ని పొందవచ్చన్నారు. విద్యార్థులు క్రమ శిక్షణతో కూడిన విద్యనభ్యసించాలన్నారు. అంతకుముందు పాఠశాల ప్రధానోపాధ్యా యుడు డి.వెంకటయ్య ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆటలపోటీలను నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నీరజ, సుప్రియ, స్వాతి, జగదాంబ, రాధా, శ్రీనివాస్ రెడ్డి, కృష్ణగౌడ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం

**చేవెళ్ల, జనవరి 24 ప్రభాతవార్త :** చేవెళ్ల మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 ఆధ్వర్యంలో జాతీయ బాలికల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కాంచ నలతా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బాలికలు ఉన్నత చదువులు చదివి గొప్ప పదవులు అధిరోహించాలని, బాలికలందరూ తమ చదువు మీద శ్రద్దపెట్టి చదవడం ద్వారా తల్లిదండ్రుల నమ్మకాన్ని పొందాలన్నారు. చెప్పిన విషయాలను దృష్టిలో పెట్టుకుని బాలికలు ఉన్న స్థాయికి చేరుకోవాలన్నారు. అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



జాతీయ బాలికల దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్న దృశ్యం

## భరత్‌కు తోడుగా చేవెళ్ల ప్రజలను నడిపించే జ్యోతి భీమ్ భరత్



భీమ్‌భరత్‌తో ఆయన సతీమణి జ్యోతి భీమ్ భరత్

**శంకర్‌పల్లి, జనవరి 24 ప్రభాతవార్త:** ఇన్నేళ్ల భీమ్ భరత్ జీవిత ప్రయాణంలో ఉద్యమ పోరాట సహచరిగా వెనుక ఉండి నడిపించిన జ్యోతి సేవలను గుర్తించిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు ఆమెను రంగారెడ్డి జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలిగా నియ మించి పార్టీ అభివృద్ధికి, మరింత ముం దుకు తీసుకెళ్లే బాధ్యతను అప్పగించడం పట్ల చేవెళ్ల కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన నోత్సాహన్ని నింపినట్లయ్యింది. ప్రజల ప్రతి కష్టంలో భీమ్ భరత్ చేసిన పోరా టంలోనూ ఇన్నాళ్లు అడుగులో అడుగు వేసి నడిపించిన జ్యోతి నేడు నేరుగా మహిళా విభాగం బాధ్యతలు తీసుకోవడంతో వారి హక్కుల కోసం పోరాడిన ఉద్యమ యోధురాలికి తోడుగా నడవడానికి అటు కార్యకర్తలు, ఇటు సామాన్య మహిళలు సన్నద్ధతను తెలిపారు.

## జ్యోతి భీమ్ భరత్‌కు అభినందనలు



జ్యోతి భీమ్ భరత్‌కు శుభాకాంక్షలు తెలిపిన పలువురు కాంగ్రెస్ నాయకులు

**శంకర్‌పల్లి, జనవరి 24 ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ మహిళా ఉపాధ్యక్షురాలిగా నూతనంగా నియమితులైన జ్యోతి భీమ్ భరత్‌కు జిల్లా వ్యాప్తంగా అభినందనలు, శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. మహిళా కాంగ్రెస్ సారధిగా జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎంతో అవకాశం ఉంటుందని అందరు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బుధవారం పలువురు నాయకులు జ్యోతి భీమ్ భరత్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రటరీ రాజు గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

## కందుకూరు మండల కాంగ్రెస్ కోఆర్డినేటర్‌గా యండి అఫ్జల్‌బేగ్



నియామక పత్రం అందుకుంటున్న అఫ్జల్‌బేగ్

**కందుకూరు, జనవరి 24, ప్రభాతవార్త:** కందుకూరు కాంగ్రెస్ పార్టీ మండల కోఆర్డినేటర్‌గా మండల పరిదిలోని నేదునూరు గ్రతామానికి చెందిన యండి అఫ్జల్‌బేగ్‌ను నియమిస్తు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి (కెఎల్ఆర్) ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా అఫ్జల్‌బేగ్ మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీకి నిబ్బదతగల కార్యకర్తగా సేవలందిస్తున్న నాకు మండల పార్టీ కోఆర్డినేటర్‌గా నియమించడం అనందంగా ఉన్నదని పదవి భాద్యతలను పెంచిందన్నారు. పార్టీ అధిష్టానం తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ అభివృద్ధికి పనిచేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగుల ప్రభాకర్‌రెడ్డి, బి పాండురంగారెడ్డి, పి రవీందర్, వి బాబు, వి నారాయణ, రాజు, అల్లె కుమార్, పి తిరుపతయ్య, శ్రీను, నర్సింహ్మా, వరుణ్, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం : జడ్పీటీసీ




జడ్పీటీసీ అవినాష్‌రెడ్డిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

**షాబాద్, జనవరి 24, ప్రభాతవార్త :** మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహద ం చేస్తా యని జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి అన్నారు. మాంటీసోరి గ్రూప్ స యాజమాన్యం క్రీడాపోటీలు గత మూడు రోజులుగా నిర్వహించారు. బుధవారం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... క్రీడాకారులు గెలుపు, ఓటమిని సహజంగా తీసుకుని లక్ష్యంవైపు పయనించాలన్నారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులు క్రీడలపై ఎక్కువగా ఆసక్తి చూపాలన్నారు. క్రీడానైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఈ క్రీడా పోటీలు ఎంతో దోహదపడుతాయన్నారు. యువత అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ఎంఈవో శంకర్‌రాథోడ్, మాంటీసోరి స్కూల్స్ సీఈవో జార్జ్ థామస్, కరస్పాండెంట్ మహేష్, హెడ్ఎం సుధాకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## నేడే జాతీయ ఓటర్ల దినోత్సవం

**ఇబ్రహీంపట్నం, జనవరి 24, ప్రభాతవార్త:** నేడు రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్ర, జిల్లా, బూత్ స్థాయిలో 14వ ఓటర్ల దినోత్సవ వేడుకలను నిర్వహించనున్నారు. ఈ మేరకు ఇబ్రహీంపట్నన డివిజన్ పరిధిలోని అన్ని మండలాల తహసీల్దార్లు, మండల విద్యాధికారులు, బూత్ స్థాయి అధికారులు జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించాలని ఇబ్రహీం పట్నం ఆర్డిఓ అనంతరెడ్డి బుధవారం ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని అన్ని మండలాల తహసీల్దార్లు, విద్యాధికా రులు ల్యాలీలు, విద్యార్థుల కు వ్యాస రచన, పాటలు, డ్రాయింగ్, పెయింటింగ్ వంటి పోటీలను నిర్వహించాలని..అదేవిదంగా బూత్ స్థాయి అధికారులు జాతీయ ఓటర్ల దినోత్సవం " నథింగ్ లైక్ ఓటింగ్, ఐ ఓట్ ఫర్ ష్యూర్ " అని ప్రతి ఒక్కరితో ప్రతిజ్ఞ చేయించి ఓటు ప్రాముఖ్యతపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని అదేశించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ వ్యాప్తంగా ఓటర్లందరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

**IN THE COURT OF THE II ADDL. CHIEF JUDGE, CITY CIVIL COURT, HYDERABAD**
**M.V.O.P.NO. 684 OF 2023**
**Between:**
Smt. R.Lalitha and another .... **Petitioners**
**AND**
U.David and others ... **Respondents**
To
Respondent No.1 :
To,
U.David, S/o. Satyanarayana, aged about 24 years, Occ: Driver on Lorry bearing No. TS 06 UD 0416, R/o. Chandanagar, Moinabad, R.R. District. 501504.
**NOTICE**
Please take notice that the Petitioner filed above case against Respondent No.1 and claimed compensation of Rs.60,00,000/- (Rupees Sixty Lakhs Only). The above case stands posted on 19.02.2024 for your appearance. So, you are hereby directed to appear in the above case 19.02.2024 at 10.30 AM either in person or through an Advocate, failing which you will be set Ex-Partee.
**(BY ORDER OF THE COURT)**
Sd/- **M.Goverdhan Rao, M.Radhika Rani**
Advocates
Flat No.106, B'Block, Prajay Alkapuri APTS, Green Hills Cly, RD.No.1, R.K.Puram, Hyderabad-500035.
Counsel For Petitioners
**Cell: 9948394469, 7675977386.**



సాయినగర్ కాలనీలో బస్తీ దర్శన్‌లో పాల్గొన్న కార్పొరేటర్ పుష్పనగేష్

## సాయినగర్ కాలనీలో బస్తీ దర్శన్

**రామచంద్రాపురం, జనవరి 24, ప్రభాతవార్త:** రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని సాయినగర్ కాలనీలో(బస్సు డిపో రోడ్డు) బుధవారం బస్తీ దర్శన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. బస్తీదర్శన్‌లో స్థానిక కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి కాలనీలో తిరుగుతూ ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలనీలో ప్రధాన సమస్యలను పరిష్కరించడం జరిగిందన్నారు. రోడ్డు నెంబర్ 5 హైటెన్షన్ రోడ్డులో సీసీ రోడ్డు పనులు మిగిలిపోయిన పనులను బుధవారం ప్రారంభించామన్నారు. కాలనీలో వీధి దీపాలు అవసరమని, డ్రైనేజీ కావాలని మహిళలు తమదృష్టికి తీసుకువచ్చారని, త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు లక్ష్మణ్ యాదిరెడ్డి, జగన్‌గౌడ్, వెంకటేశ్వర్లు, కృష్ణకుమార్, విష్ణు, రమేష్, రాజు, ప్రీతి గౌడ్, అర్చన, వశాలి తదితరులు పాల్గొన్నారు.

### మెదక్ ఎంపి టికెట్ బీరయ్యయాదవ్‌కు కేటాయించాలి

**నాగల్‌గిద్ద, జనవరి 24, ప్రభాతవార్త:** రానున్న పార్లమెంట్ ఎన్నికలను పుర్కరించుకుని మెదక్ పార్లమెంట్ టికెట్‌ను బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా తెలంగాణ ఉద్యమకారులు,బిసిల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న బీరయ్యయాదవ్‌కు కేటాయించాలని ఎంపిపి ఉపాధ్యక్షులు పండరి యాదవ్, పార్టీ మండల అధ్యక్షుడు మైత్రి పండరిలు వినతి చేశారు. బుధవారం నాగల్‌గిద్దలో వారు మాట్లాడుతూద బిఆర్ఎస్ అధిష్టానం బీరయ్యయాదవ్‌కు టికెట్‌ను కేటాయిస్తే భారీ మెజార్టీతో బీరయ్యను పార్లమెంట్ తలుపులు తట్టేలా చేస్తామన్నారు.

### నేడు హైదరాబాద్‌లో జరిగే బూత్‌స్థాయి కార్యకర్తల సమావేశానికి హాజరుకావాలి

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగులగారి మల్లేశంగౌడ్**

**కొల్చారం, జనవరి 24 ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో ఈ నెల 25వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు జరిగే బూత్ స్థాయి కార్యకర్తల సమావేశానికి నాయకులు, కార్యకర్తలు, అన్ని గ్రామాల బీఎల్ఏలు, బూత్ అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు హాజరుకావాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగులగారి మల్లేశంగౌడ్ విజ్ఞప్తి చేశారు. బుధవారం కొల్చారంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పీసీసీ అధ్యక్షులు, సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరగనున్న ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే హాజరవుతారన్నారు. విశిష్ట అతిథిగా ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి దీపాదాస్ మున్షి హాజరై ప్రసంగిస్తారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తప్పకుండా హాజరు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

### శిలాఫలకంలో జిల్లా ఇంచార్జ్ మంత్రి పేరు లేదు

**-అధికారులపై చర్యలు తీసుకోవాలి: కుమార్**

**ఘట్‌కేసర్, జనవరి 24, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం మర్రిపల్లిగూడ గ్రామపంచాయతీ కార్యాలయ భవనం ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకంలో జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పేరు వేయకుండా నిర్లక్ష్యం చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎదులాబాద్ మాజీ ఎంపిటిసి కందుల కుమార్ డిమాండ్ చేశారు. శిలాఫలకంలో ప్రోటోకాల్ ప్రకారం స్థానిక ఎమ్మెల్యేతో పలువురు ఎమ్మెల్సీల పేర్లను ఇంజనీరింగ్ అధికారులు వేయించారని ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీధర్‌బాబు పేరును మాత్రం మరచిపోయి అలసత్వం ప్రదర్శించారని విమర్శించారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారినా అధికారులు ఇంకా గులాబి సర్కార్‌లో పనిచేస్తున్నట్లుగా వ్యవహరిస్తూ ప్రోటాకాల్‌ను ఉల్లఘిస్తుండటం సరికాదని కుమార్ పేర్కొన్నారు.

## బాలికలను భారంగా చూడొద్దు

**ఇంటికి లక్ష్మి ఆడపిల్ల.. ఉన్నత చదువులకు ప్రభుత్వాల ప్రోత్సాహం**



బాలికలలతో జడ్పీ చైర్‌పర్సన్

**బషీరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** బాలికలను భారంగా చూడొద్దని ఆడపిల్లలు పుడితే ఆ ఇంట్లో మహాలక్ష్మి పుట్టిందని సంబరపడాలని వికారాబాద్ జిల్లా చైర్‌పర్సన్ సునీత మహేందర్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా బషీరాబాద్ మండల కేంద్రంలోని బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడపిల్లలు పుడితే భారంగా భవిస్తారని, మగపిల్లల కోసం ఆరాటపడుతుంటారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం భేటి బచావో..భేటి పడావో కార్యక్రమం ద్వారా కొంత మంచి జరిగిందన్నారు. ఈసారి పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు మంచి మార్కులు సాధించి బషీరాబాద్ సత్తా చాటాలని విద్యార్థులకు సూచించారు. ఎంపిపి కరుణ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హీర్యానాయక్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ తదితరులు ఉన్నారు.

### నూతన సంవత్సర క్యాలండర్ ఆవిష్కరణ



నూతన సంవత్సర క్యాలండర్‌ను అవిష్కరిస్తున్న కడా ప్రత్యేకాధికారి

**కొడంగల్, జనవరి 24ప్రభాతవార్త** దళిత బహుజన శ్రామిక యూనియన్ డీబీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగం సాయిలు అద్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను అవిష్కరించారు. బుధవారం స్ధానిక కడా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి చేతుల మీదుగా నూతన సంవత్సర క్యాలెండర్‌ను అవిష్కరించారు. కార్యక్రమంలో డీబీఎస్‌యూ నాయకులు వెంకటయ్య, స్వప్న, వీరేష్, అంజిలయ్య, వెంకటమ్మ, అనంతయ్య, సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

**స్పెల్ బీ రీజనల్ ఫైనల్‌ను నిర్వహించిన ఎస్బీఐ లైఫ్ ఇన్సూరెన్స్**

భారతదేశంలో అత్యంత విశ్వసనీయమైన ప్రైవేట్ జీవిత బీమీ సంస్థల్లో ఒకటైన ఎస్బీఐలైఫ్ ఇన్సూరెన్స్ హైదరాబాద్‌లో తమ స్పెల్‌బీ- స్పెల్‌మాస్టర్ ఆఫ్ ఇండియా 13వ ఎడిషన్ రీజనల్ ఫైనల్‌ను నిర్వహించింది. ఆసిఫ్ నగర్‌లోని మెస్కో గ్రేడ్ స్కూల్‌లో ఎనిమిదవ తరగతి చదువుతున్న 13 సంవత్సరాల విద్యార్థిని రుమైసావాజిద్ ఎస్బీలైఫ్ ఇన్సూరెన్స్ బీఎడిషన్ హైదరాబాద్ రీజినల్ ఫైనల్‌ను గెలుచుకుంది.

**చౌమాన్ రెండవ అవుట్‌లెట్**

తూర్పుభారతదేశం నెం.1 చైనీస్ బ్రాండ్‌గా పేరుగాంచిన చౌమాన్ హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో తన 2వ అవుట్‌లెట్‌ను గ్రాండ్‌గా ప్రారంభించినట్లు ప్రకటించింది. స్విగ్గీ-జొమోటా కంటే చైనీస్ విభాగంలో అత్యధికంగా అమ్ముడైన బ్రాండ్‌గా గుర్తింపు పొందింది కోల్‌కతా స్టైల్ చిల్లీ చికెన్ కుంగ్ పావో చికెన్ వంటి కొన్ని సిగ్నేచర్ స్పెషల్ల కోసం ఎవరైనా ఎదురు చూడవచ్చు.





మాట్లాడుతున్న కలెక్టర్ వల్లూరి క్రాంతి, హాజరైన ఉపాధ్యాయులు

# '10'లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

**సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి**

**సంగారెడ్డిమున్సిపాలిటీ, జనవరి 24, ప్రభాతవార్త:** రానున్న 10వ తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక దృష్టిని సారించాలని జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లోని ఆడిటోరియంలో 10వ తరగతి ఉత్తమ ఫలితాల సాధనకు జిల్లా స్థాయి ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యా శాఖ అధికారులు, పాఠశాలల(దత్తత) ప్రత్యేక అధికారులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి పాఠశాలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రణాళికలు రూపొందించుకోవాల న్నారు. చదువులో వెనుక బడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. జిల్లాలోని ప్రతి పాఠశాలకు ఒక ప్రత్యేక అధికారిని నియమించామన్నారు. 55 రోజుల్లో విద్యార్థులు చదువుకోవాల్సి తీరు, ప్రణాళికలపై ఎప్పటికి అప్పుడు సూచనలు చేస్తూ ఉండాలన్నారు. విద్యార్థులు క్రమ శిక్షణతో చదువుకునేలా పోషకులకు తగు సూచనలు చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు, జిల్లా సైన్స్ అదికారి లింబ్రా, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్‌డిఓ శ్రీనివాస్‌రావు, యంఈఓలు, ప్రధానోపాధ్యాయులు, ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

# పరిశోధన ఫలాలు సామాన్యులకు ఉపయోగపడాలి

**-జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి**



కలెక్టరేట్‌లో వేసిన మగ్గులను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి

**సంగారెడ్డి టౌన్, జనవరి 24, ప్రభాతవార్త:** పరిశోధన ఫలాలు సామాన్యులకు చేరాల్సిన అవసరం ఉందని, సామాన్యులు పరిశోధన ఫలాలను ఉపయోగించుకుంటేనే పరిశోదనలకు ప్రయోజనమని జిల్లాకలెక్టర్ వల్లూరి క్రాంతి సూచించారు. బుధవారం పట్టణంలోని తారా ప్రభుత్వ కళాశాలలో రాజనీతి శాస్త్రము, కంప్యూటర్ సైన్స్ విభాగాలు సంయుక్తంగా పరిశోధన విధానం-సవాళ్లు అనే అంశంపై రెండు రోజుల (24,25 తేదీలలో) జాతీయ సదస్సును నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి ముఖ్యఅతిథిగా హాజరై పర్యావరణ పరిరక్షణను కూడా పరిగణలోకి తీసుకుని పరిశోధనలు సాగాలని సూచించారు. విశేషఅతిథిగా హాజరైన హైదరాబాద్ కేంద్ర విశ్వవిదాయలయం తెలుగు విభాగాధిపతి ఆచార్యులు దార వెంకటేశ్వరరావు పరిశోధన అవశ్యకత, అవకాశాలు, అవరోధాల గురించి వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రత్నప్రసాద్, డాక్టర్ మనీష్‌సింగ్, జాతీయ సదస్సు ఉప సంచాలకులు జోత్స్న, డాక్టర్ నాగప్రసాద్, జగదీశ్వర్, వైస్ ప్రిన్సిపాల్ ప్రవీణ, అన్నపూర్ణ, డాక్టర్ సిద్దులు, డాక్టర్ రవికుమార్ జలీల్, కంప్యూట్ విభాగ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**ముగ్గులను పరిశీలించిన కలెక్టర్**

**సంగారెడ్డిమున్సిపాలిటి, జనవరి24, ప్రభాతవార్త:** ఈ నెల 25వ తారీఖున జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురష్కరించుకుని బుధవారం సంగారెడ్డిలోని కలెక్టరేట్ ఆవరణలో మహిళామణులకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. మహిళలు వేసిన రంగు రంగు ముగ్గులను కలెక్టర్ ఆసక్తిగా తిలకించారు. ముగ్గుల పోటీల్లో ప్రతిభ చాటిన మహిళలకు ఈ నెల 25న నిర్వహించే జాతీయ ఓటర్ల దినోత్సవం రోజున బహుమతులు అందచేస్తామన్నారు. ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళకు ప్రశంసా పత్రాలు అందచేస్తామన్నారు. కార్యక్రమంలో డిఎస్ఓ వనజాత, స్వీప్ నోడల్ అధికారి అఖిలేష్‌రెడ్డి, జిల్లా అధికారులు, ఎన్నికల విభాగపు అధికారులు పాల్గొన్నారు.



మల్లన్నసాగర్ వద్ద పూజలు చేస్తున్న మంత్రి కొండా సురేఖ

### మల్లన్నసాగర్ నుంచి సాగునీటిని విడుదల చేసిన మంత్రి

**తొగుట, జనవరి 24, ప్రభాతవార్త :** మండల పరిధిలోని మల్లన్నసాగర్ రిజర్వాయర్ నుంచి యాసంగి పంటలకు రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవదాయశాఖ మంత్రి, మెదక్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి కొండా సురేఖ బుధవారం రాత్రి సాగునీటిని విడుదల చేశారు. అంతకుముందు ఆమె రిజర్వాయర్‌వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్విచ్ అన్ చేసి మల్లన్న సాగర్ నుంచి నీటిని విడుదల చేయడంతో రైతులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్, ఇరిగేషన్ ఇఎన్సీ హరిరామ్, దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిపి లతా, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే**

**హత్నూర జనవరి 24: ప్రభాతవార్త:** కొన్యాల, సికింద్లాపూర్ గ్రామాలలో చేపట్టిన పలు అబివృద్ధిపనులకు ఎమ్మెల్యే వి.సునీతారెడ్డి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. కొన్యాలలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. సికింద్లాపూర్‌లో వాటర్‌ట్యాంక్ నిర్మాణం, సిసి రోడ్డు పనులకు శంకుస్థాపనలు చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వి. సునీతారెడ్డి, ఎంపిపి నర్సింలు, జడ్పీటిసి అంజనేయులు, సర్పంచ్‌లు మానిక్‌రెడ్డి, ఉపసర్పంచ్ కొడిపల్లి యాదగిరి, సొసైటీ చైర్మన్ దుర్గారెడ్డి, ఎంపిటిసి విఠల్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి నర్సింహారెడ్డి, డిసిఎంఎస్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు రాంచంద్రారెడ్డి, స్థానిక నాయకలు బుచ్చిరెడ్డి, గొల్లకృష్ణ, కె.రాములు, గౌస్, సుధాకర్ పాల్గొన్నారు.



సికింద్లాపూర్‌లో అబివృద్ధి పనుల్లో పాల్గోన్న సునీతారెడ్డి

### ఇటుక బట్టీల నుంచి బాలకార్మికులకు విముక్తి

**సంగారెడ్డి మున్సిపాలిటి, జనవరి 24, ప్రభాతవార్త:** ఫసల్వాది గ్రామంలోగల ఎమ్మెన్నార్ నగర్‌లో కొనసాగుతున్న ఇటుక బట్టీలను జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి ఆదేశాల మేరకు బుధవారం తహసీల్దార్, అసిస్టెంట్ లేబర్ అధికారి, జహీరాబాద్ సిడిపిఓ సిఐ సంగారెడ్డిలు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇటుకబట్టీలో ఆరుగురు బాలకార్మికులు పనులు చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. బాలకార్మికులతో పనులు చేయించుకుంటున్న ఇటుక బట్టీ యజమానికై కేసు నమోదు చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు. తల్లిదండ్రుల కోరిక మేరక బాలకార్మికులను వారి సొంత జిల్లా బోలంగిర్ జిల్లా, ఒడిస్సా రాష్ట్రానికి పంపించామని అధికారులు పేర్కొన్నారు. బాలకార్మికులను పనుల్లో పెట్టుకుంటే చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు.

**అక్రమ కేసులను నిరసిస్తూ దౌల్తాబాద్‌లో**

### హిందూ సంఘాల ఆధ్వర్యంలో ధర్నా

**హత్నూర జనవరి 24: ప్రభాతవార్త:** అక్రమ కేసులను నిరసిస్తూ హత్నూర మండలం దౌల్తాబాద్ చౌరస్తాలో బుదవారం వివిధ హిందూ సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సోమవారం దౌల్తాబాద్‌లో జరిగిన సంఘటనకు సంబంధించి పలవురు రామభక్తులపై పోలీసులు కేసులు నమోదు చేశారు. దీంతో అక్రమ కేసులను నిరసిస్తూ వారు ధర్నా నిర్వహించి, ఆందోళన చేపట్టారు. జైశ్రీరామ్ అంటూ నినాదాలు ఇచ్చారు. ధర్నా చేస్తూన్న విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర నాయకులు, నర్సాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ మురళీయాదవ్, బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షుడు జి.శ్రీనివాస్ తదితరులు చేరుకొని వారికి మద్దతుగా ధర్నాలో పాల్గొన్నారు. అనంతరం చౌరస్తా నుండి దౌల్తాబాద్ గ్రామం వరకు ర్యాలీగా వెళ్ళారు. ఈ సందర్భంగా స్థానిక వ్యాపారస్థులు తమ దుకణాలను స్వచ్ఛందంగా మూసివేశారు. ఈ విషయమై హత్నూర ఎస్.ఐ.సుభాష్‌ను వివరణ కోరగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తూన్నామని అన్నారు.



దౌల్తాబాద్ చౌరస్తాలో ధర్నా చేస్తున్న దృశ్యం

# బేటి బచావో..బేటీ పడావోను ముందుకు తీసుకెళ్లాలి

**కలెక్టరేట్‌లో జాతీయ బాలికల దినోత్సవం**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 24, ప్రభాతవార్త:** బాలికల సంక్షేమం కోసం అమలు చేస్తున్న కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకు వెళ్లాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి అన్నారు. మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో బుధవారం జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ గౌతమ్ ఆదేశాల మేరకు జిల్లా సంక్షేమాధికారి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో 14వ జాతీయ బాలికల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి హాజరై జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. బాలికలకు ఉండే హక్కులు, విద్య, ఆరోగ్యం, పోషకాహారం వంటి అంశాలపై అవగాహన కల్గిస్తూ బాలికలకు తగిన రక్షణ, ఆరోగ్యకరమైన వాతావరణ కల్పించేందుకు ఏలాంటి చర్యలు చేపట్టాలో వివరించారు. బేటి బచావో బేటి పడావో అనే పథకంతో దేశ వ్యాప్తంగా బాలికలను రక్షణ, చదువు దిశగా ప్రయత్నిస్తు ఒదన్నారు. 18 సంవత్సరాలు నిండిన తర్వాతే బాలికలకు వివాహం చేద్దాం మన వంతు సహాయం అందించి బంగారు తెలంగాణకు బాటలు వేద్దామని ఏసీ అందరితో ప్రతిజ్ఞ చేయించారు.



జ్యోతిప్రజ్వలన చేస్తున్న అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి తదితరులు

ఈసందర్భంగా వివిధ పాఠశాలలు, చైల్డ్‌కేర్ సంస్థలు నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈకార్యక్రమంలో సిడబ్ల్యుసీ కమిటీ చైర్‌పర్సన్ రాజారెడ్డి, కమిటీ సభ్యులు, జిల్లా ఆరోగ్య అధికారి డాక్టర్ రఘునాధ్‌స్వామి, జిల్లా విద్యా, డిఆర్‌డిఓ, రాచకొండ, సైబరాబాద్, షీటీం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రూ. 51 లక్షలతో బూచినెల్లిలో అభివృద్ధి పనులు

**-అదనపు కలెక్టర్ చంద్రశేఖర్**





మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

**జహీరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త :** మండలంలోని బూచినెల్లి గ్రామంలో సిఐఈ ఆటోమోటివ్ ఇండియా లిమిటెడ్ సిఎస్ఆర్ కింద 51 లక్షల రూపాయలతో పలు అభివృద్ధిపనులకు బుధవారం శ్రీకారం చుట్టారు. సిసి రోడ్లు, డ్రైన్లు, హైమాస్ లైట్స్‌లను అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ప్రారంభించారు. కార్యక్రమంలో సిఐఈ ఇండియా మేనేజ్‌మెంట్ బాధ్యులు వినాయక కండేరావు, చంద్రజిత్ సర్దార్, సర్పంచ్, గ్రామస్థులు పాల్గొన్నారు.

### మోతిమాత జాతర ఉత్సవాలు ప్రారంభం

**-అమ్మవారికి గిరజనుల బోనాలు ఊరేగింపు**



మోతిమాత జాతరలో అమ్మవారికి బోనాలను ఊరేగిస్తున్న గిరిజన భక్తులు

**జహీరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** మొగుడంపల్లి మండలంలోని ఉప్పర్‌పల్లి తండాలో మోతిమాత జాతర ఉత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభం అయ్యాయి. రెండు రోజుల పాటు జరిగే జాతర ఉత్సవాలను పురష్కరించుకుని ఆలయ ఆవరణలో ఆలయ పూజారి, జతర ఉత్సవ కమిటి చైర్మన్, సర్పంచ్ రామ్‌శెట్టి చవాన్‌ల ఆధ్వర్యంలో ధ్వజారోహణ చేసి జాతర ఉత్సవాలను ఆరంభించారు. ఆలయ ఆవరణలో హోమాలు నిర్వహించి అమ్మవారిని భక్తులు దర్శించుకున్నారు. గిరిజనులు సాంప్రదాయ దుస్తులు ధరించి జాతర ఉత్సవాల్లో పాల్గొడం ఆకట్టుకుంది. జాతర ఉత్సవాలకు హాజరైన ప్రజల కోసం మొగుడంపల్లి పిహెచ్‌సి ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.

### ఉర్సు ఉత్సవాల్లో ఎమ్మెల్యే జిఎంఆర్



ఉర్సు ఉత్సవాల్లో పాల్గోన్న ఎమ్మెల్యే జీఎంఆర్

**పటాన్‌చెరు, జనవరి 24, ప్రభాతవార్త:** పట్టణ పరిధిలోని హజ్రత్ సయ్యద్ నిజాముద్దీన్ షహిద్ దర్గా ఉర్సు ఉత్సవాల్లో పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దర్గాలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. హిందూ, ముస్లీం తేడా లేకుండా ప్రతి ఒక్కరూ ఉర్సు ఉత్సవాల్లో పాల్గొంటారని తెలిపారు. ఉర్సు ఉత్సవాలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిక అని అన్నారు. అనంతరం దర్గా కమిటీ సభ్యులు ఎమ్మెల్యే జీఎంఆర్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అఫ్జల్, ముస్లీం మత పెద్దలు లియాకత్ అలీ, వాజిద్ అలీ, హామీద్, అజ్మత్, ఇమ్రాన్, దర్గా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### ఆర్టీసీ ఉత్తమ బస్సు డ్రైవర్లకు సన్మానం



ఆర్టీసీ డ్రైవర్‌ను సన్మానిస్తున్న సిఐ మహేందర్‌రెడ్డి, డిఎం కవిత

**ఘట్‌కేసర్, జనవరి 24, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ బస్‌టెర్మినల్‌లో బుధవారం ఉత్తమ ఆర్టీసీ డ్రైవర్లకు అధికారులు సన్మానం చేశారు. ఉదయం మొదటి బస్సు నుంచి విధులకు హాజరయ్యే డ్రైవర్లు అందరికి చెంగిచర్ల డిపోమేనేజర్ కవిత, సహాయ మేనేజర్ ఆనందరావులు గులాబి పుష్పాలు అందించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ మహేందర్‌రెడ్డి, ఎస్ఐ అశోక్‌లు విచ్చేసి డ్రైవర్లకు శాలువాలు కప్పి పూలదండలతో సత్కరించారు. డ్రైవర్లు వెంకటేశ్వర్లు, కృష్ణారెడ్డి, శేఖర్‌లను ఉత్తమ డ్రైవర్లుగా తమ సర్వీసు కాలంలో ఏలాంటి ప్రమాదాలు చేయనందుకు గాను సన్మానించారు.

### జిల్లా వ్యాప్తంగా ఓటరు నమోదుకు మంచి స్పందన

**ఫారం-6, 7, 8 ద్వారా 1,91,120 ధరఖాస్తుల స్వీకరణ**

**నేడు జాతీయ ఓటరు దినోత్సవం..పాల్గొన్ననున్న గవర్నర్**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 24, ప్రభాతవార్త:** జిల్లాలో ఓటరు నమోదు కార్యక్రమానికి మంచి స్పందన లభిస్తుందని బూత్‌స్థాయి అధికారుల నుంచి ప్రతిఒక్కరూ తమ విధులు సక్రమంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించినందుకు రెండు రోజుల పాటు ప్రత్యేక ఓటరు నమోదు ప్రక్రియను చేపట్టగా ఫారం-6కు జిల్లా వ్యాప్తంగా 1,03,688 ధరఖాస్తులు రాగా ఫారం-7కు 37,139, ఫారం-8కు సంబంధించి 50,293 రాగా మొత్తం 1,19,120 ధరఖాస్తులు స్వీకరించడం జరిగిందన్నారు. ఈనెల 25న జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా జిల్లాలోని కూకట్‌పల్లి జెఎన్‌టియూలో జరిగే ప్రత్యేక కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఎన్నికల అధికారులు పాల్గొంటారని కలెక్టర్ గౌతమ్ తెలిపారు.